CREDAI HYDERABAD

శుక్రవారం
8-3-2024
సంపుటి : 19 సంచిక : 324
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar

CREDAI HYDERABAD



శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం & విద్యా శాఖ మంత్రి



శ్రీ మల్లు భట్టి విక్రమార్క
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & విద్యుత్ శాఖ మంత్రి



శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ & హౌసింగ్ మంత్రి, సమాచార మంత్రి

ప్రారంభోత్సవం 10:00 am, 8th March'24.

## అతి పెద్ద ప్రాపర్టీ షో

8/9/10 MARCH 2024

HITEX, HYD.

CREDAI HYDERABAD PROPERTY SHOW 13TH EDITION

TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.

Title Sponsor: APARNA – Lead the future

Powered by: VASAVI GROUP – You dream. We deliver.

Palladium Plus Sponsor: 360 LIFE

Palladium Sponsor: HONER HOMES

Platinum Plus Sponsors: MY HOME GROUP, TERMINUS

Platinum Sponsors: SMR HOLDINGS, Janapriya UPSCALE, Vertex, indis, RAJAPUSHPA, Primark, RAMKY, Hallmark, CYBERCITY, SUMADHURA, AURO REALTY, ASBL, urbanrise, NAMISHREE, GREENMARK DEVELOPERS

Diamond Sponsors: RV NIRMAAN, JAIN, VEEKAY, SATTVA, WESTERN CONSTRUCTIONS, sunshine

Gold Plus Sponsors: APR GROUP, Keerthi, Anuhar HOMES

Gold Sponsors: RAGHURAM, DEV, Beams & Columns, AAKRITI, giridhari Homes, VAISHNAVI, VAJRAM, GREENRICH GROUP, Aspire Spaces, MAKUTA, ICICI Bank, EIPL

Pavilion Sponsors: SBI, PVR, GREENSPACE

Silver Sponsors: ororia, NCC Urban, Modi Builders, DEVI HOMES, NIHARIKA, VISION, PRAJAY, L&T Finance

Premium Sponsors: SIRI SAMPADA HOMES, HIVISION, PACIFICA, Central Bank of India, Bank of Baroda, MACJ, CEILING CREW, IIFL

Creative Partner: WIGWAM WOO

Event Partner: NAMDHARI EVENTS



# జన జాతరకు వేళాయె..

## హర హర మహాదేవ...శంభో శంకర...

ఏటేటా పెరిగే శివలింగం..తల మీది నుంచి జాలువారుతున్న గంగాజలం..అర్ధనారీశ్వర అవతారం.. పార్వతీ కురుల ఆనవాళ్లు..చలువరాతి స్థూపాకార లింగం..ఒక్కటా... రెండా.... ఎన్నో అద్భుతాలు, విజ్ఞాన శాస్త్రానికే అంతుచిక్కని విశేషాలున్న ఆలయమిది. అంతేకాదు..సాక్షాత్తు కైలాసనాథుడే ఇక్కడఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు. శంభులింగేశ్వరుడిగా వెలిశాడనిపురాణ కథలు చెప్తున్నాయి. ఇన్నివిశేషాలు ఉన్న ఈ ఆలయం గురించి... ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభుశంభులింగేశ్వర ఆలయం సూర్యాపేటజిల్లా మేళ్లచెరువు గ్రామంలో ఉంది.ఈ ఆలయం దక్షిణ కాశిగా ప్రసిద్ధి. దేశంలోని అతికొద్ది దర్శనీయ శైవక్షేత్రాల్లో ఇది ఒకటి. ఈ ఆలయంలో స్వామి లింగాకారంలో కొలువై ఉన్నాడు. శివలింగం ప్రతి పన్నెండేళ్లకు ఒక అంగుళం చొప్పున పెరుగుతుండడం విశేషం. అంతేకాదు.. శివలింగం మీద ఒక చిన్న రంధ్రం ఉంది. అందులో ఎప్పుడూ నీళ్లు ఉంటాయి. అందులో నీళ్లు ఎన్నిసార్లు తీసినా మళ్లీ జలం ఊరుతూనే ఉంటుంది.అందుకే సాక్షాత్తు గంగమ్మ కొలువై ఉంది అంటారు అక్కడి వాళ్లు. ద్విలింగం కావడం వల్ల సగ భాగం పార్వతీ దేవి, మరో సగ భాగం శివుడుగా అర్ధనారీశ్వర రూపంలో దర్శనమిస్తాడు. శివలింగానికి ఐదు చోట్ల బొట్లు పెట్టినట్టు ఒక మార్క్ ఉంటుంది. శివలింగం పెరుగుతున్న కొద్దీ ఆరో బొట్టు ఏర్పడుతోంది. వెనుకభాగంలో పార్వతీదేవి అమ్మవారి కురుల ఆనవాళ్లు కనిపిస్తాయి. ఈ క్షేత్రం వెయ్యేండ్ల చరిత్ర కలిగిన అత్యంత ప్రాచీన ఆలయంగా గుర్తింపు పొందింది...

కోదాడ, మార్చి 7 (నినాదం న్యూస్):

- మహాశివరాత్రి జాతరకు ముస్తాబైన మేళ్లచెరువు...
- ఐదు రోజులపాటు ఘనంగా జరగనున్న జాతర
- సుమారు 5 లక్షల మంది భక్తులు హాజరుకానునట్లు సమాచారం..
- ఆకర్షణగా నిలవనున్న భారీ లైటింగ్ ప్రభలు
- ఎడ్ల పందాలకు పెట్టింది పేరు మేళ్లచెరువు...
- సూర్యాపేట జిల్లా పోలీసులు భారీ బందోబస్తు...



**• పుణ్యక్షేత్రాల పుట్టినిల్లు...**

ఈ శివాలయానికి వచ్చిన భక్తులు మేళ్లచెరువులో ఉన్న మరికొన్ని విశిష్టమైన ఆలయాలు దర్శించుకోవచ్చు. ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చే వెంకటేశ్వరుడు, అరుదైన రాహుకేతు ఆలయంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనే ఎత్తయిన పంచముఖ ఆంజనేయుడిని దర్శించుకోవచ్చు. మేళ్ల చెరువుకు సమీప గ్రామం రేవూరులో పంచపాండవుల ఆలయం, చండీ పీఠ వ్యవస్థాపకుల పర్యవేక్షణలోని వనదుర్గ అమ్మ, పురాతన సంతాన సోమేశ్వర ఆలయం చూడొచ్చు. మేళ్లచెరువు వెళ్తే చూసేందుకు చాలానే ఆలయాలు ఉన్నాయి.

**• జాతరకు ముస్తాబైన ఆలయం...**

మేళ్లచెరువు స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబైంది. 8 నుంచి ఐదు రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్స వాలను నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది.మేళ్లచెరువు జాతర అంటే ఎడ్ల పందాలకు పెట్టింది పేరు. ఎడ్ల పందాలు, బండ లాగుడు పోటీలకు తెలంగాణ, ఏపీ నుంచి లక్షలాది మంది తరలివస్తారు. భారీ లైటింగ్ ప్రభలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీ సులు చర్యలు చేపట్టారు. బందోబస్తు కోసం 300 మందిని కేటాయించడంతో పాటు, సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా జాతర ప్రదేశాన్ని నిత్యం పరిశీలించనున్నాయి. అలాగే ఆర్టీసీ ఆధ్వర్యంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతి అరగంటకు మేళ్లచెరువుకు ఆర్టీసీ బస్సు నడపనున్నారు...

**• పాంచానక దీక్షతో బ్రహ్మోత్సవాలు....**

మేళ్లచెరువు శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు ఉత్సవాల నిర్వహిస్తుంటారు. అంకురార్పణతో మొదలై అభిషేకాలు మహాన్యాసకపూర్వ రుద్రాభిషేకంతో కుంకుమార్చనలు రథోత్సవం నిత్య పూజలతో చివరి రోజు పూర్ణాహుతి పవళింపు సేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి.

**• 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం...**

ఈ దేవాలయం పురాతన దేవాలయం కావడం.. ఇక్కడ 5 రోజుల పాటు నిర్వహించే ఎద్దుల పందాలు విద్యుత్ అలంకరణతో ఏర్పాట్లను చూసేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున హాజరు కానున్నట్లు కమిటీ నిర్వహకులు తెలిపారు. సుమారు 5 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసి దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.

**• ఆకర్షణగా నిలవనున్న ఎడ్ల పందాలు...**

మేళ్లచెరువు జాతర అంటే ప్రజలకు గుర్తుకొచ్చేది ఎడ్ల పందాలు. ఇక్కడ పందాలకు ప్రత్యేక సంతరించుకుంది. తెలంగాణ ఆంధ్ర ,కర్ణాటక రాష్ట్రాల నుండి 8 విభాగాలలో 200 జతల ఎడ్లు పోటీలలో పాల్గొననున్నాయి. ఎద్దుల పందెల కోసం ప్రత్యేకంగా కోర్టును ఏర్పాటు చేసి దానిలో బండలను ఏర్పాటు చేశారు. ఎద్దుల బల ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వహకులు చేస్తున్నారు. ఈ పందెలలో గెలుపొందిన ఎడ్ల జతల వారికి లక్షల విలువ చేసే బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**• విద్యుత్ కాంతులతో..**

భక్తులను ఎక్కువగా ఆకర్షించేది ప్రభల ఊరేగింపు.. ఈ శివాలయానికి ప్రత్యేక ఆకర్షణ శివరాత్రి రోజు రాత్రి సుమారుగా 10 విద్యుత్ ప్రభలు 50 అడుగుల ఎత్తైన ప్రభలపై ఆకర్షణమైన లైటింగ్ ఏర్పాటు చేసి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. వీటిని చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వస్తారు. జాతర ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

**• 300 మంది సిబ్బందితో బారీ బందోబస్తు...**

ఈ జాతరకు మంత్రులతో పాటు ఎంపీలు ఎమ్మెల్యేలు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ముఖ్య నాయకులు వివిధ శాఖల అదికారులు పాల్గొంటుననున్నారు. దీంతో శాంతిభద్రతలు, ట్రాఫిక్ దృష్టిని ఉంచుకొని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో ఇద్దరు డీఎస్పీ ఆధ్వర్యంలో 11 సీఐలు 40 మంది ఎస్ఐలు 300 మంది సిబ్బందితో బారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు . 30 సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే 7రూట్లలో వాహనాలకు పార్కింగ్ స్థలాలను గుర్తించి చదును చేసి ఉంచామని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి తెలిపారు. పారిశుధ్యం దృష్టిలో ఉంచుకొని 200 మంది పారిశుధ్య కార్మికులతో పనులను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 60 టెంపరరి టాయ్‌లెట్లను 15 చోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటిని మైహోమ్ సిమెంట్ పరిశ్రమ అందిస్తున్నట్లు మేళ్ల చెరువు పంచాయతీ అధికారులు తెలిపారు. అత్యవసర వైద్య సేవలకోసం 2 మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి 108ను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. 24 గంటలు సేవలు అందించే విధంగా 3 షిఫ్టులలో 16 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. జాతరను చూసేందుకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేట ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. జాతరకు వచ్చే భక్తులకు 5 రోజులు వివిధ పార్టీల నాయకులు వేరువేరుగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

## మునగాలలో జరిగే భూ అక్రమాలను అరికట్టాలి : రాయల కృష్ణ

**CHANGE OF NAME**

I, MASUDA (Old Name), H.No.19-1-59, Ashok Nagar, Bellampalli, Mancherial Dist - 504251, T.S. have changed my name as **SYED MASUDA** (New Name), W/o. SYED FAYAZ UDDIN for all purposes.

**మునగాల,మార్చి 7 (నినాదం న్యూస్):** మున గాల మండల కేంద్రంలో అక్రమ లే అవుట్లు గ్రామపంచాయతీ అను మతులు లేకుండా ఏర్పాటు చేసుకొని అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసం చేస్తున్నారని వీటిపై సమగ్ర విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో మునగాల మండల కేంద్రానికి చెందిన రాయల కృష్ణ మునగాల ప్రత్యేక అధికారి, తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాయల కృష్ణ మాట్లాడుతూ... మునగాల మండల కేంద్రంలో అక్రమ బెంచర్లు అడ్డు అదుపు లేకుండా ఏర్పాటు చేసుకొని అటు గ్రామ పంచాయతీనీ, ప్రభుత్వ ఆదాయానికి తీవ్రస్థాయిలో గండి కొడుతున్నారని మున గాల మండల కేంద్రంలో అక్రమ వెంచర్లు సర్వేనెంబర్ 494, 495/1 లలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ప్లాట్స్ ఏర్పాటు చేశారని, అదేవిధంగా రియల్ ఎస్టేట్ దారులు ఎకరాలను సెంట్ల రూపంలోకి మార్చి రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని, అదేవిధంగా గ్రామపంచాయతీ అధికారులు అక్రమ మార్గాలలో, లంచాల అలవాటు పడి ప్రభుత్వ భూములను, ప్రభుత్వ స్థలాలను గ్రామపంచాయతీ రికార్డులలో నమోదు చేస్తున్నారని సత్వరమే అటువంటి వాటిని పరిశీలించి తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో రైతు బంధు పథకం లో అనర్హులు ఉన్నారని, ఇంటి స్థలాలు కూడా సెంటులలో రిజిస్ట్రేషన్ చేయించుకుని దర్జాగా నిర్మాణాలు చేపట్టి, రైతు బంధు కూడా తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. ఇదే విషయాన్ని ఆర్డీవోకు, డిపిఓ కు కూడా తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణాల కోసం స్థలాలు కొనుగోలు చేసే వ్యక్తులు విధిగా లేఅవుట్ పర్మిషన్ తో పాటు, గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేవా అని ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. మునగాల మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు అక్రమ రిజిస్ట్రేషన్ కు ఉపయోగపడే తప్పుడు ధృవపత్రాలు, ప్రభుత్వ రికార్డులలో తప్పుడు నమోదులు చేస్తున్నారని వారిని గుర్తించి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లను తొలగించాలి

### కాలిని సంక్షేమ సంఘం డిమాండ్

**అల్వాల్ ,మార్చి 7 (నినాదం న్యూస్) :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోనిచంద్రపురి కాలనీ ఓల్డ్ ఆల్వాల్ లో నిర్మాణం కొనసాగుతున్న మెకానిక్ షెడ్ ను తొలగించాలని కాలనీ సంక్షేమ సంఘం అనుమతి లేకుండావిరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని చంద్రపురి కాలనీ సంక్షేమ సంఘం పోలీస్ స్టేషన్లో . జిహెచ్ఎంసి కార్యాలయంలో డిసి శ్రీనివాస్ రెడ్డికి చంద్ర పులి కాలనీ సంక్షేమ వినతి పత్రం అందజేశారు. కాలనీ సంక్షేమ సంఘం అనుమతి లేకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని వారు అన్నారు. దీనివల్ల నా కాలనీలో పిల్లలకు వృద్ధులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముందు ముందు ఎలాంటి నిర్మాణాలను ప్రోత్సహించేది లేదని వారు పత్రిక ముఖంగా తెలియజేశారు. కాలనీలో ప్రశాంతత కోల్పోతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ డి దేవేందర్ సెక్రటరీ శశికాంత్, శ్రీనివాస్, ఆదిత్య, జగన్మోహన్రావు కొండలరావు, భాస్కరరావు, మీరా అలీ, మొదలగు వారు పాల్గొన్నారు.

## నిరుపేద అనాథలకు దుప్పట్లు పంపిణీ

**మహేశ్వరం, మార్చి 7 (నినాదం న్యూస్):** అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, చార్ మినార్ పరిసర ప్రాంతాలలో రోడ్ల పక్కన నివసించే 48 మంది వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. సన్నీ కుమార్ రాపాక (ఫౌండర్ అండ్ చైర్మన్ అక్షిత ఫౌండేషన్) ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR**

I.A. No. 782 of 2022
IN
O.S.No. 623 OF 2022

BETWEEN:
Mohd. Akbar, S/o. Mohammed Ali ...Petitioner/Plaintiff
**AND**
Mr. Mohd Ali S/o. Late Maqdoom Ali ...Respondent/ Defendant

To.
Mr. Mohd Ali, S/o. Late Maqdoom Ali Aged about: 43 years, Occ: Business, R/o. Qayam Nagar, M.M. Pahadi, Attapur Village, Rajender Nagar, R.R. Dist, T.S.


**NOTICE**

Please take notice that the above-named petitioner/plaintiff has filed the above said petition and you were arrayed as respondent/defendant in the above said petition in IA No. 782 of 2022 in OS No.623 of 2022 and that the hereby directed to said petition is posted on 08.04.2024. Hence, you are appear before the above said Hon'ble Court on 08-04-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

**//BY ORDER OF THE COURT//**

M/s.Suresh Shiv Sagar,
Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X Roads, Hyderabad.)

## జీవన పోరాటంలో మేటి మహిళ



**భీమదేవరపల్లి మార్చి 7 (నినాదం న్యూస్):** భర్త అకాల మరణం, కళ్ల ముందు ఎదిగిన పిల్లలు, చేయూత అందించే చేతులు లేవు.. తన స్వశక్తినే నమ్ముకున్న ఆ మహిళ జీవన పోరాటంలో తనతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పిస్తూ మహిళ లోకానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆమె జీవితంలో ముందుకు సాగుతున్న తీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామానికి చెందిన మసున స్వరూప జీవనశైలిపై ప్రత్యేక కథనం. ఉన్నత చదువులు చదివి తగిన సౌకర్యాలు ఉంటే ఎంతటి అసాధ్యాన్నైనా సాధించేందుకు నేడు మహిళలోకం ముందడుగు వేస్తున్నారు. ఉన్నత చదువులు లేకపోయినా ఎలాంటి ఆసరా లేకున్నా కట్టుకున్న తన భర్త మరణించినా కూడా మొక్కవోని ధైర్యంతో తన కుటుంబ పోషణ నిమిత్తం వెనకడుగు వేయకుండా తన ఇద్దరు కూతుళ్ళను ఉన్నత ఉన్నత స్థానాలకు చేర్చేందుకు తను పడుతున్న కష్టమే నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లోకానికి స్ఫూర్తి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గత కొంతకాలంగా స్థిరపడి జీవనం సాగిస్తున్న మసూన స్వరూప గత నాలుగు సంవత్సరాల క్రితం తన భర్త శ్రీనివాస్ పాముకాటుకు గురై మృతి చెందాడు. అయినా కూడా విశ్రమించకుండా తన పిల్లల ఉన్నత చదువుల కోసం తన భర్త చేసిన వృత్తిని కొనసాగిస్తుంది. ఒంటరి మహిళ ఎలా కుటుంబ పోషణ సాగిస్తుంది అనుకున్న వాళ్లకు ధీటైన సమాధానం చెబుతూ అదే వృత్తిని రెట్టింపు ధైర్యంతో చేస్తూ జీవన గమనంలో ముందుకు సాగుతుంది. వివిధ సందర్భాలలో రాజకీయ నాయకులు ఇతర ప్రముఖులు ప్రచారం కోసం ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను కడుతూ, పెళ్లిళ్లు మరియు ఇతర శుభకార్యాలు సందర్భంగా ఇళ్ల దగ్గర దేవాలయాలలో చలువ పందిళ్ళు వేస్తుంది. ఫ్లెక్సీలు చలువ పందుల కొరకు సామాగ్రి తరలింపులో వాడే మూడు చక్రాల ట్రాలీ ఆటో సైతం తానే నడుపుకుంటూ వెళ్లి ఈ పనులను చేస్తూ తమతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. స్వరూప పెద్ద కూతురు అనుష్క ములుకనూరు మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతోంది, చిన్న కూతురు అక్షయ స్థానిక ఎస్ ఆర్ కె స్కూల్లో థర్డ్ క్లాస్ చదువుతుంది. తనకు సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లోనే ఉంటుంది. ప్రభుత్వం తన కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తే తమ కుటుంబానికి ఉపయోగపడుతుందని అంటుంది.



## చదువుకున్న బడికి చేయూతగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**మునగాల,మార్చి 7 (నినాదం న్యూస్):** మున గాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981-82 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థి మిత్రులు కలిసి పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు నిమిత్తం పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే ఒకప్పుడు జెడ్పిహెచ్ఎస్ మునగాల లో చదివి ప్రస్తుతం వివిధ హోదాలలో స్థిరపడి, తాము చదివిన పాఠశాలకు ఏదో రకంగా సాయపడాలని ఒక మంచి ఉద్దేశంతో మిత్రులందరు పాఠశాలలను సందర్శించి సమస్యలు, పాఠశాల స్థితిగతులను పరిశీలించి త్వరలో పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాల ఏర్పాటులో భాగంగా తమ వంతు సహాయంగా 10,000 నగదును అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సీతారామరాజు,పూర్వ విద్యార్థులు నల్లపాటి శ్రీనివాస్, ఎర్ర అంజన్ రెడ్డి, కర్నాటి సుధాకర్, గాడిపర్తి ఉమామహేశ్వరరావు పాఠశాల ఎస్.కే ఫాతిమా, వి గోవర్ధన్, వై.జ్యోతి,ఎస్.కే జాఫర్, విద్యా భవాని, నాగమణి, వై వి నారాయణరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, పద్మ, ఉషా రాణి పాల్గొన్నారు.

## నాకోసం కాదు -దేశం కోసం ఓటేయండి

### కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్



**చొప్పదండి మార్చి 7(నినాదం న్యూస్) :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చేపట్టిన ప్రజాహితయాత్ర సందర్భంగా చొప్పదండిలో పలు ఆసక్తికర అంశాలను ప్రస్తావించడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీని ,కాంగ్రెస్ పార్టీని పలుసార్లు విమర్శించడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన పనులపై , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పష్టమైన వివరణ ఇవ్వడంపై ఇక్కడి నియోజకవర్గం ప్రజలు చాలా ఆసక్తిగా తన ప్రసంగాన్ని వినడం జరిగింది. ఇచ్చిన హామీలను 80 రోజులు గడుస్తున్న వాటిపై ప్రజలకు స్పష్టమైన అవగాహనను కల్పించకపో వడంతో ప్రజలు అయోమయానికి గురవడం జరిగిందని, ముఖ్యంగా రైతులకు ఇచ్చినటువంటి హామీ లను ఇప్పటివరకు నెరవేర్చకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఏంటి అనేది మీరు తెలుసుకోవాలన్నారు. గతంలో పార్లమెంటు ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం నుండి మెజారిటీ ఇవ్వడం పట్ల తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కేటీఆర్ పై పలు సవాళ్లను విసరడం జరిగింది. ప్రస్తుత పార్లమెంట్ ఎలక్షన్ లో నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని, మీ పార్టీ నాయకులు ఓడిపోతే బిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ చేసుకోవాలని సూచిం చారు. ఇప్పటివరకు కరీంనగర్ పార్లమెంటు సంబంధించిన అంతవరకు 12 వేల కోట్ల రూపాయలను అభివృద్ధికి సహకరించానని, మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధికి తోడ్పడుతానని దీనికిగాను మీ అందరి సహాయ సహకారాలతో మీ యొక్క ఓటు ద్వారా నన్ను గెలిపించుకోవాలని ఈ ప్రజాహిత యాత్ర ద్వారా తెలియజేస్తున్నాను అన్నారు. నా కోసం కాకుండా దేశం కోసం బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి పౌరునికి ఉందని, ఈ దేశ అభివృద్ధిలో మీ అందరి సహకారం అందించి మళ్లీ మూడవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొడిగ శోభక్క, బిజెపి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ , చొప్పదండి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు మొగిలి మహేష్ , అనుకారి సాయి, హాలో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

**IN THE COURT OF THE HONBLE I ADDL JUNIOR CIVIL JUDGE, MEDHCAL -MALKAJGIRI AT : MALKAJGIRI**

O.S.NO. 164 OF 2024

**Between:**
Kossireddy Govinda Rajulu ....**PLAINTIFF**
**AND**
1. The Tahsildar, Neredmet Divison , Medchal - Malkajgiri District
2.All Concerned.
....**DEFENDANT No.2**

**NOTICE TO DEFENDANT No.2**

It is hereby informed to the Defendant No.2 , Plaintiff had filed suit declare as legal heir of late K.Jagadishwar Rao against the defendant No.1 and No.2 on the file Honble I Addl junior civil judge Medhcal -Malkajgiri at Malkajgiri The Hon'ble had directed to file paper publication in Ninadam daily newspapers. If any Defendant or any persons in the above matter are hereby informed that, they would appear in the court at 10.30 A.M on 20/03/2024 in the above court either through counsel or party-in-person, otherwise the Hon'ble court will decide the case on merits according to law.

**(BY ORDER OF THE COURT)**

P.BOSU BABU,
P.Shiva Kumar
K.Pranank,
Advocates,
Office: Plot No.16, High Court Colony,Vanasthalipuram, Hyderabad,Mobile No.994815186

WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 8, 2024 | సంపుటి - 20 | సంచిక 177 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

### స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కారానికి కృషి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్:** 'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 10



పాఠకులు, ప్రకటన కర్తలు, శ్రేయోభిలాషులకు

మహాశివరాత్రి పర్వదిన

శుభాకాంక్షలు

- ఎడిటర్, నినాదం

# బీఆర్ఎస్‌వి దిక్కుమాలిన విధానాలు

### ఒక్క శాశ్వత అభివృద్ధి పనీ చేయలే

- హైదరాబాద్ కోసం కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా
- రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు సీఎం శంకుస్థాపన
- ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వెల్లడి



పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

హైదరాబాద్,మార్చి7(నినాదం న్యూస్):

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

తరువాయి 10లో..

### పాతబస్తీ మెట్రోకు నేడు శంకుస్థాపన

సిఎం రాకతో భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

10

## నిన్ను ఖతం చేస్తారు జాగ్రత్త

### మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్

### రేవంత్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయి

### కాళేశ్వరం రిపేర్ చేయకుండా డ్రామాలు

### కరీంనగర్ బిఆర్ఎస్ సభలో కెటిఆర్ విమర్శలు



కరీంనగర్,మార్చి7(నినాదం న్యూస్):

కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గతంలోనూ సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు.

**మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. 'నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే.. గొంతు కోస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు.**

## చెరువు శిఖంలో మల్లారెడ్డి అల్లుడి కాలేజీ

### దుండిగల్‌లో కూల్చివేసిన అధికారులు

**హైదరాబాద్:** మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలలకు చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. 10

## వర్షపాతంపై సిఎం తప్పుడు సమాచారం

### గతేడాది 14శాతం అత్యధిక వర్షపాతం

### లోటు వర్షపాతం పేరుతో అబద్దాలు: కెటిఆర్

10

తెలంగాణలో వర్షపాతం నమోదుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షపాతంపై ముఖ్యమంత్రివి అబద్దాలని చెప్పారు. భారత వాతావరణ శాఖ లెక్కల ప్రకారం 2023`24 సంవత్సరానికి సాధారణం కంటే 14 శాతం ఎక్కువ వర్షపాతం రాష్ట్రంలో నమోదైందని తెలిపారు.



## లిక్కర్ కేసు పెద్దదేం కాదు

### దాన్ని మా లీగల్ టీమ్ చూసుకుంటుంది

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధీమా

హైదరాబాద్, నినాదం న్యూస్:

లిక్కర్ కేసు పెద్ద కేసు కాదని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. కేసును టీవీ సీరియల్ కేసు లెక్క లాగుతున్నారు.. నాకు ఆమె అన్నారు. ఆదర్శ్ కుంభకోణం ఏమైందని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. సీతక్కకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తామని హామీ ఇచ్చారని, మహిళ అయిన ఆమెకు డిప్యూటీ సీఎం ఇవ్వాలని డిమాండ్ తరువాయి 10లో..

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు




### ఎమ్మెల్సీలను నియమించే అధికారం కేబినేట్‌దే

ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టి వేసింది.

**కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల నియమించింది. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్ పై విచారణ తేలేంత వరకు ఎమ్మెల్సీల నియామకాలను ఆపాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించవద్దని మండలి ఛైర్మన్ ను ఆదేశించింది. దాంతో కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది.**

హైదరాబాద్,మార్చి7(నినాదం న్యూస్):

భారాస ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, తరువాయి 10లో..

### అభ్యంతరాలు ఉంటే తిప్పి పంపాలే తప్ప ..

### కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల నియామకం చెల్లదు

### గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన హైకోర్టు

## ఉక్రెయిన్‌పై క్షిపణిదాడి

### తృటిలో తప్పించుకున్న ఇరు దేశాధినేతలు

న్యూఢిల్లీ:

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలై గత నెల నాటికి రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. అయినా కూడా పలు దేశాల నేతలు ప్రయత్నాలు చేసినా కూడా ఇప్పటి వరకు ఈ దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఉక్రేనియన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, గ్రీస్ ప్రధాన మంత్రి కిరియాకోస్ను కలిసేందుకు వెళ్లిన సమయంలో మరో ఎటాక్ జరిగింది.

తరువాయి 10లో..

## 15నుంచి ఒంటిపూట బడులు

### 18 నుంచి టెన్త్ పరీక్షలు

### ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ



హైదరాబాద్:

వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.

## కాంగ్రెస్, టిడిపి వల్లే పాలమూరు వెనకబాటు

### చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ లోపాలే శాపాలు



### పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులు చేసిన కెసిఆర్

### రేవంత్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

సంగారెడ్డి,మార్చి7(నినాదం న్యూస్):

మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే కారణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలన్నారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు పాలమూరు పాలిట శాపాలుగా మారాయని విమర్శించారు. పాలమూరు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. సంగారెడ్డిలో పార్టీ నాయకులతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. పాలమూరు వలసలకు కారణం తరువాయి 10లో..

## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

### చైనాకు గట్టి హెచ్చరిక చేసిన రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,మార్చి7(నినాదం న్యూస్):

భారత్` చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం తరువాయి 10లో..

## సంపాదకీయం

# మహిళాభ్యుదయం మన సంకల్పం కావాలి !

ఏటా మహిళా సదస్సుల..మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కనసీం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. మహిళలను గౌరవిస్తున్న మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. జిఎస్టీ రాబుడులను ఎలా పెంచాలన్న ఆలోచన తప్ప ఇలాంటి విషయాల్లో చిత్తశుద్ధి లేదు. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. మహిళా బిల్లుకు సంబంధించి బిల్లు పాస్ యినా అది అప్పుడే అందుబాటులోకి రాలేదు. దానికి మరో ఐదేళు వేచిచూడాల్సి రాక తప్పదు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందాలన్న బిజెపి ఎత్తుగడ తప్ప వారికి మేలు చేయాలన్న పట్టుదల, చిత్తశుద్ధి మోడీలో లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లోనే వారికి రిజర్వేషన్లు అమలయివుంటే బాగుండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుం టున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. బేటీపడావో.. బేటీ బచావో ఓ నినాదంగా మారింది. కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉండేది. కానీ అలా జరగలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే రేప్ చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. అందుకే చట్టసభల్లో వారికి గౌరవం ఇచ్చేలా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలుచేసివుంటే బాగుండేది. పరిస్థితులపై మనమంతా మహిళల హక్కులపై చర్చించాలి. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనడంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు.వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యాకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో ..బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి.మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది.

# మహిళలు సమాజంలో మరింతగా ఎదగాలి...

సమాజం పురోగతికి మహిళల పాత్ర ఎనలేనిది.మహిళలు లేనిదే సమాజం లేదు.ప్రపంచ వ్యాప్తంగా మహిళలు వారి వారి రంగాలలో రానిస్తూ వున్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని, సమాన వేతనం, ఓటు హక్కు మొదలైన డిమాండ్ల కోసం శ్రామిక మహిళలు పోరాటాలు చేశారు. దానికి గుర్తుగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడింది. ఆ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. కానీ అలాంటి చారిత్రాత్మక ఘటనలు సాధారణ వ్యవహారాలుగా మిగిలి పోతుండటం నేటి విషాదం. ఆ ఉద్యమాల చరిత్రను మరుగున పడేసి వాటి స్థానాల్లో వేడుకలను నిర్వహిస్తున్నారు. లాభాలను తెచ్చిపెట్టే మార్కెట్ ప్రేరేపిత ప్రాజెక్టులుగా మార్చివేస్తున్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్షత, వేధింపులకు గురౌతున్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు, చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టాలని సీఐటీయూ నిర్ణయించింది.

**మహిళల శ్రమను గుర్తించాలి, క్రమబద్ధీకరించాలి...** ఇంటిపని, వంట పని, గృహ నిర్వహణ, పెద్దల పిల్లల, సంరక్షణ, నీళ్ళు, వంట చెరుకు తీసుకురావటం మొదలైన పనులతో మహిళలు రోజు మొత్తం శ్రమిస్తున్నారు. భారతదేశంలో మహిళలు తమ ఇల్లు, పిల్లలు, పెద్దల కోసం చేస్తున్న జీతభత్యంలేని శ్రమ విలువ దేశ స్థూల జాతీయోత్పత్తిలో 3.1శాతం అని ఐఎల్ఓ తన నివేదికలో పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లోని రైతు, వ్యవసాయ, గ్రామీణ కార్మిక (ఇటుక బట్టీలు, బీడీ మొదలైన) కుటుంబాల్లోని స్త్రీలు వీటితో పాటు పశువుల పెంపకం, వ్యవసాయ పనులు కూడా చేస్తారు. తాగునీరు, వంటచెరకు, పిల్లలు, వృద్ధుల సంరక్షణా కేంద్రాలు, ఆరోగ్య వసతులు అందుబాటులో లేకపోవడంతో ఈ మొత్తం బాధ్యత, పనులు ఆడవారి మీదే పడుతున్నాయి. ఇన్ని బాధ్యతలు మోయవలసి రావటంతో వారి సమయం, శక్తి మొత్తం ఈ వేతనంలేని శ్రమకే వెచ్చిస్తున్నారు. ఇటువంటి వేతనంలేని సంరక్షణ పనుల కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5గంటలకుపైగా వెచ్చిస్తున్నారు. వీటన్నిటితో పాటు పని ప్రదేశాలలో శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 57మిలియన్‌ల మంది సరైన ఆరోగ్య సంరక్షణ వసతులులేక ఉద్యోగాలు వదిలేస్తుంటే, ఆ ఖాళీలను వేతనంలేని కార్మికులతో నింపుతున్నారు. పీల్చి పిప్పి చేస్తున్న పనిభారం కారణంగా అత్యధిక మంది మహిళలు తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగాలు వదిలేస్తున్నారు. మన దేశ జనాభాలో సగం మంది మహిళలలో అత్యధిక మంది సంరక్షణ, సేవ పనులు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, అనుబంధ పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించటం లేదు. ఈ పథకాలను వ్యవస్థీకృతం చేసి విస్తృత అసంఘటిత రంగ మహిళలు, పిల్లలకు ఆరోగ్య, శిశు రక్షణా సౌకర్యాలు కల్పించాల్సిందిపోయి బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్‌లకు నిధులను తగ్గించేసి, ప్రయివేటు వారికి అప్పగించి క్రమంగా మూసేయాలని చూస్తోంది. ఐఎల్ఓ సిఫారసులు 45, 46ను అనుసరించి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనాలు, పెన్షన్ చెల్లించాలనే దీర్ఘకాల డిమాండ్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. వామపక్ష పార్టీలు తప్ప ప్రధాన రాజకీయ పార్టీలేవీ తమ ఎన్నికల ఎజెండాలో శ్రామిక మహిళల డిమాండ్లను చేర్చడంలేదు.

**మహిళలు, పిల్లలపై పెరుగుతున్న హింస...** ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక మూల మహిళలపై అత్యాచారం, హింస, యాసిడ్ దాడులు, హత్యలు జరుగుతున్నాయి. ఇండ్ల దగ్గర నుంచి వసతి గృహాల వరకు ఆడపిల్లలను లైంగిక అవసరాలకు వాడుకొనే వికృతి వ్యాపించింది. అత్యాచారం, అక్రమ రవాణా, హత్యలు సాధారణ విషయాలైపోతున్నాయి. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు, పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయి. దేశంలో మహిళలు, బాలికలు ముఖ్యంగా దళిత బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో డేటా ప్రకారం 2018తో పోలిస్తే 2019లో 7.3శాతం మహిళలపై హింస పెరిగింది. ఇక తెలంగాణ విషయంలో ఈ లెక్కలను పరిశీలిస్తే 18,394మంది మహిళలపై హింసకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. ఇది 2018తో పోలిస్తే 2021 లో 18.76శాతం పెరిగిందని సర్వేల్లో వెల్లడైంది.ఈ సంఖ్య గత మూడేండ్లతో రాష్ట్రంలో నేతలు దోషులను శిక్షించడానికి బదులు దోషులతో అంటకాగుతున్నారు. చివరికి 3-4ఏండ్ల పసిపిల్లలను కూడా వదలటంలేదు. ఆడవారు ఏమి ధరించాలి, ఎవరితో మాట్లాడాలి, ఎక్కడికి వెళ్లాలి అనే విషయాలపై ఆంక్షలు విధిస్తున్నారు. మహిళలపై హింసకు పాల్పడ్డవారిని శిక్షించటానికి బదులు, ఇటువటి ఆంక్షలతో మహిళలకే శిక్ష విధిస్తున్నారు.నిత్యం ఏదో ఒక చోట మహిళల మీద అత్యాచారములు కోకొల్లలుగా జరుగుతూనే ఉన్నాయి.వావి మరసలు మరిచి పశువుల్ల మారుతూ వున్నారు. ఎన్ని కటిన చట్టాలు తెచ్చిన కూడ ఆగడం లేదు.సినిమాలు,సీరియల్ ప్రభావము ఎక్కువ అయినది.మహిళలు ఇంకా అన్ని రంగాలలో తమ ప్రతిభ చాటాలి.పురుషులకు ధీటుగా మహిళలుఎదగాలి.ఉత్తమ మహిళలకు గుర్తింపు వుండాలి.

కామిడి సతీశ్ రెడ్డీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా - 9848445134.

# బహుజనుల ఆత్మగౌరవ పతాక ఝుల్కారీబాయి



దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహిళల త్యాగాలు, భాగస్వామ్యాలు కూడా మరువ లేనివి. అలాగే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలోనూ ఒక త్యాగశీలి భాగస్వామ్యం చాలా మందికి తెలియనిది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝూన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝూన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికి ససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝూన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝూన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝుల్కారీబాయి... ఝుల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝూన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి.1857లో అలజడి రేగడంతో ఝూన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారంభించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షులుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవుకొవ్వును, పందికొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగుబాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపోయిన ఝూన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝూన్సీతో పాటు అన్ని ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారత సిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝూన్సీరాణిని నిర్బంధించి ఝూన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారతనారీ క్షేత్రంలో మచ్చుతునక ఝూన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝుల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువ లేనిది. ఝుల్కారీబాయి (నవంబరు 22, 1830 - 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝూన్సీ యుద్ధంలో ప్రముఖపాత్ర పోషించింది. ఆమె ఝూన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధిగాంచిన 1857-58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝూన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమి పుత్రిక ఝుల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝూన్సీలక్ష్మీబాయి సరసన ఝుల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝూన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝుల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝుల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝూన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝుల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రు సేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝూన్సీ రాజ్యాన్ని చుట్టుముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పించుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝుల్కారీబాయి తానే ఝూన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝూన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝుల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝుల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝుల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగ స్వామ్యాన్ని పెంచడంతో పాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుం టున్నా, నేటికీ మహిళ లు అనేక సమస్యల వలయలలో కొట్టు మిట్టాడుతునే ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపథ్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారం లోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కొంటున్నారు.1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కో వడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం - స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్- ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహిం చినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ - మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోపబడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376-బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# లైంగిక వేధింపులపై చట్ట పర చర్యలు

పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటం వారి ప్రాథమిక హక్కులను హరించడమే. ఆయా సందర్భాలలో మహిళలు అన్యాయానికి, అసమానతలకు, గురవుతుండడం తరుచూ జరుగుతున్నదే. లింగసమానత్వం విషయంలో ఆశించిన స్థాయిలో సమాజంలో మార్పు రాకుండా ఉండడం చూస్తున్నదే. లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ పేరుతో జరిగే అనిష్టపూర్వక, ఆమోద యోగ్యం కాని లైంగిక ప్రవర్తనలు భారతదేశంలోనే కాక ప్రపంచ మంతటా అడ్డుకట్ట వేయలేక పోతుండడం పాత విషయమే. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నేరాల్లో అత్యధిక భాగం పురుషుల వల్ల మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలే. అయితే ఏ మహిళ గానీ, పురుషుడు గానీ తమ వ్యక్తిగత గౌరవానికి హొదాకూ భంగం కలిగించే అటువంటి ప్రవర్తననూ దానివల్ల వ్యక్తులకూ, సంస్థలకూ, సమాజానికి జరిగే హానికర ప్రభావాలనూ సహించ వలసిన అవసరం లేకుండా ప్రపంచ దేశాలు పకడ్బందీ చర్యలు గైకొంటున్నాయి. అలాంటి ప్రవర్తనా ధోరణిని అణిచివేయ వలసిన అవసరాన్ని గుర్తించి అనేక దేశాలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులని నిషేధిస్తూ, వాటికి వ్యతిరేకంగా చట్టబద్ధమైన చర్యల్ని చేపట్టాయి. పని ప్రదేశాల్లో మహిళల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నిరోధం, నివార ణ, పరిహారాలు) చట్టం, 2013 ను ఆమోదించడం ద్వారా భారతదేశం కూడ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై చర్యలను బలోపేతం చేసింది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారత దేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నించి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం. ఇది 2012 సెప్టెంబరు 3న లోక్ సభ ఆమోదం పొందింది. తర్వాత రాజ్య సభలో 2013 ఫిబ్రవరి 26న ఆమోదం పొందింది. ఈ బిల్లు చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. మహిళల మీద పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. పని ప్రదేశాల్లోని లైంగిక వేధింపులకు వ్యతిరేకమైన ఫిర్యాదులకు పరిహా రం అందేలా చూస్తుంది. మతం, జాతి, కులం, లింగ భేదం, లేదా ఇతరముల ఆధారంగా జీవన హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను అరికట్టడానికి వీలు లేదని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుంది. అంతేకాక ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, హుందాగా జీవించే హక్కు, ఏ వృత్తి, ఉద్యోగం, వాణిజ్యం లేదా వ్యాపారం అయినా చేపట్టే హక్కుల లో నే లైంగిక వేధింపులు లేని వాతా వరణంలో పని చేసే హక్కు కూడా ఉంది. లైంగిక వేధింపులనేవి మహిళలకు సమాన అవకాశాలకూ సమానత్వ ప్రాతిపదికను పొందేందుకు అడ్డంకు అవుతాయదన్న కారణంగా భారత ప్రభుత్వం ప్రత్యేకించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో నిబద్ధతను కన పరిచాయి. అలాగే మార్గదర్శ కాలను లేబర్ కమీషనర్లకు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలకు మార్గదర్శక సూత్రాలను రూపొందిం చడం జరిగింది. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల పట్ల జరిగే లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, పరిహారాలు) చట్టం 2013, అమలులో భాగంగా, కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాల్లోనూ, జిల్లా స్థాయిల్లోనూ, ఉద్యోగుల, పనివార ల, మహిళా సంస్థల్లోనూ ఉపయో గించేందుకు ఎప్పటికప్పుడు యీ చట్టం లోని మార్గదర్శక సూత్రాలను వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా మెరుగుపర్చు కోవచ్చునని నిర్ణయించడం జరిగింది. ఒకే చోట పనిచేస్తున్న సమయంలో మగ, ఆడవాళ్ళ, మధ్య స్నేహ పూర్వక బంధాలు ఏర్పడటం సర్వ సాధారణం. అయితే కొన్ని సందర్భాలలో వారి మధ్య సంభాషణలు, ప్రవర్తనలు శ్రుతి మించే అవకాశమూ ఉంటుంది. ఇద్దరికీ ఇబ్బంది లేనప్పుడు ఎలాంటి సమస్యా లేదు. పరస్పర అంగీకారం కొరవడి, మహిళ అభ్యంతరం చెప్పాక కూడా అవతలి వ్యక్తి అలానే వ్యవహరిస్తే అది లైంగిక వేధింపు కిందకే వస్తుంది. వేధించే వ్యక్తి ఆఫీసులో తమకంటే పై స్థాయిలో ఉన్నవాడైతే, వాళ్లపై ఫిర్యాదులు తమ ఉద్యోగాలకు ఎసరు పెట్టే ప్రమాదం ఉందని వారు భయపడుతున్నారు. అందుకే వారు ధైర్యంగా ఫిర్యాదు చేయ లేకపోతున్నారు. ఒక్కో సందర్భం లో ఆ వ్యక్తి ఏదైనా చేస్తాడనే భయంతో కూడా మహిళ లు మౌనంగా ఉండిపోతున్నారు. చట్ట ప్రకారం పది మందికన్నా ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి సంస్థా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ'ని ఏర్పాటు చేయాలి. దానికి ఒక సీనియర్ మహిళా ఉద్యోగి నాయ కత్వం వహించాలి. అందులో సగానికి పైగా మహిళా సభ్యులుం డాలి. మహిళల కోసం పనిచేసే ఏదో ఒక ఎన్జీవో ప్రతినిధికి కూడా అందులో సభ్యత్వం ఉండాలి. పదిమందికంటే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థల్లో ఎవరైనా మహిళా ఉద్యోగి వేధింపులకు గురైతే, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# చిన్న దామెర చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాలపై అధికారుల ఉక్కు పాదం

- ఎం.ఎల్.ఆర్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు.
- రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో నిర్మాణాలు కూల్చివేస్తున్న





**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని చిన్నదామెర చెరువులో వెలిసిన అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కు పాదం మోపారు. గురువారం మల్కాజ్గిరిఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఎంఎల్ఆర్, ఏరోనాటి కల్ ఇంజనీరింగ్ కళాశాలయాజమాన్యం చిన్నదామెర చెరువులో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను హైకోర్టు ఆదేశాలతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వచ్చి పరిశీలన చేశారు. చిన్నదామరి చెరువులో ఎకరాల విస్తీర్ణంలో చెరువును ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు జరిపినట్లు నిర్ధారించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం ఉదయం నుండి ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కూల్చివేతలను నిర్వహించారు. మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య జెసిపిల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. ఈ కూల్చివేత సందర్భంగా ఒక సందర్భంలో కళాశాల విద్యార్థులంతా కూల్చివేయబడుతున్న కళాశాల భవనంలోకి ప్రవేశించి వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. కూల్చివేతలను నిలుపుదల చేయుటకు ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులు అక్కడికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై కక్షగట్టి కక్షపూరితంగా వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్‌తో సంప్రదించి కూల్చివేతలు నిలిపివేయాలని ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నం విఫలమైంది. విద్యార్థులందరూ వెళ్లిపోయిన అనంతరం అధికారులు తిరిగి కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. కూల్చివేత సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

## మహిళా దినోత్సవ వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డిని మర్యాద ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ చల సాని భారతి, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అం తర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలనీ ఆహ్వానించారు. కార్యక్రమంలో సభ్యులు సుజాత రెడ్డి, వాణి,రాజేశ్వరీ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందించి.. వృద్ధుల సమస్య పరిష్కరించి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07( నినాదం న్యూస్)** సూర్యాపేట పట్టణంలోని 22 వార్డులో పెన్షన్ తీసుకోవ దంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను గత నెల సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ జిల్లా కలెక్టర్ వెంకట్రావు ను కలిసి వార్డులో పెన్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గురువారం మరో మారు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి వినతి పత్రం అంద జేయగా, మున్సిపల్ కమిషనర్ తో చర్చించామని ఏప్రిల్ నుండి వార్డులో పెన్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు, వృద్ధులు జిల్లా కలెక్టర్ వెంకట్రావుకు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్తారం శివాలయం దర్శనానికి మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి మార్చి 7 (నినాదం న్యూస్):** కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధ కట్టడం ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి జాతర వేడుకలకు బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గతంలో శిథిలావస్థలో ఉన్న సమయంలో మాజీ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా ఆలయ దర్శనానికి వచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఆలయ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని మాట ఇచ్చారు. ప్రస్తుతం మంత్రిగా ముత్తారం త్రికుటేశ్వర ఆలయానికి రావడం పట్ల భక్తులు, ఆలయ నిర్వహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి మంత్రిగా సహకారం అందించి ఆలయ అభివృద్ధిలో భాగస్వామి కావాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్




**సదాశివపేట మార్చ్ 7(నినాదం న్యూస్).** నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్ విద్యార్థులకి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం సదాశివపేట పట్టణంలోని రావుస్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ పాటిల్ హాజరై, పాఠశాల ప్రిన్సిపల్, మహిళ ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అపర్ణ పాటిల్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, సమస్య ఎదురైనప్పుడు ఐక్యమత్యంతో పరిష్కరించుకోవాలని అన్నారు. ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించు కోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ సభ్యులు




**కుత్బుల్లాపూర్, మార్చి7 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గాజులరామారం లాల్ సాహెబ్‌గూడకు చెందిన ఎస్పిఆర్ సొసైటీ, శ్రీరామ్ నగర్ – "ఏ"కు చెందిన నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గతంలో పాలకవర్గ సభ్యులతో కలిసిమెలిసి కాలనీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. లాల్‌సాహెబ్‌గూడ ఎస్పిఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు కోపాలింగం, ప్రధాన కార్యదర్శి మద్దెల మల్లేష్, కోశాధికారి ఉప్పరి రాజు, సలహాదారులు రవీందర్, సాయిబాబా, అశోక్, పాండులు పాల్గొన్నారు.

నవయువ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియూరి మహేష్, ప్రధాన కార్యదర్శి వెంకట రమణయ్య, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మహేష్, సిద్ధులు, హైమద్, సంయుక్త కార్యదర్శి, సమద్, మహేష్, ప్రెసి డెంట్ అజయ్, ఫెరొజ్ ఆర్గనైజర్లు మనీష్ గౌడ్, ప్రేమ్ ఇతర సభ్యులు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో 125 డివిజన్ మాజీ వార్డ్ మెంబర్ సింగారం మల్లేష్, కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హెలెన్ కెల్లర్స్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**మల్కాజిగిరి, మార్చి 7(నినాదం న్యూస్):** ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా గురువారం హెలెన్ కెల్లర్స్ కళాశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ ఆధ్వర్యంలో 62 మంది మహిళలకు ఘనంగా సత్కరించారు. పాఠశాల జూనియర్ కాలేజీ, యుజిపిజి కాలేజీ మహిళ ఉపాధ్యాయ, ఇతర మహిళా సిబ్బందిని పాఠశాల స్థాపికులు లయన్ ఉమర్ ఖాన్ తన సతీమణితో పాల్గొని పాఠశాల కళాశాలలో పనిచేయు 62 మంది మహిళ సిబ్బందిని శాలువాతో సత్కరించి బహుమతులను అందజేశారు. లయన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ తనకు లభించిన ఒక గొప్ప వరమనే ఈ మహిళ సిబ్బంది యొక్క సహాయ సహకారాలతో హెలెన్ కెల్లర్స్ సంస్థ దాదాపు నాలుగు పదుల సంవత్సరాలు నడుపుతూ ఎంతోమంది వికలాంగ విద్యార్థులకు రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి విద్యా సహాయాన్ని అందజేయడం ఒక గొప్ప వరముగా చెప్పుకోవచ్చునని, ఈ విజయానికి కారకురాలైన తన తల్లి రామేజాభి ఒక ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా పనిచేస్తూ తన కుటుంబ సభ్యులకు ఒక మార్గదర్శకురాలుగా ఉంటూ,ఈ హెలెన్ కెల్లర్ పాంశాల పుట్టుకకు కారకురాలై ఉద్యోగ విరమణ తరువాత నిర్వాహకురాలుగా వ్యవహరించి తాను రిటైర్ అయిన తరువాత తన జీవితాన్ని తన పెన్షన్‌ను పాఠశాల అభివృద్ధికి ఇవ్వడం ఎంతో స్ఫూర్తిదాయకమని తన తల్లి రమీజాభి గురించి తెలియజేసారు.

ప్రస్తుతమున్న 62మంది మహిళ సిబ్బంది తక్కువ జీతంతో ఎక్కువ శ్రమిస్తూ తమకున్న ఫ్యాషన్‌తో వికలాంగుల జీవితాలను మార్చే ఉద్దేశంతో కలిసి పనిచేస్తున్నారని, అందుకు తాను ఉపా ధ్యాయులకు, ఉపాధ్యాయ సిబ్బందికి ఎల్లప్పుడూ రుణపడి ఉం టానని తెలిపారు. అనంతరం ఇంగ్లీష్ టీచర్ ప్రముద మాట్లాడు తూ ఈకళాశాల ద్వారా మాకు బదురులకు సహాయం చేసే అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మధుకుమార్, మరి అంజయ్య, లయన్ బిక్షపతి, లయన్ రాజేంద్రప్రసాద్, లయన్ శశిధర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## సంగమేశ్వర ఆలయంలో పరమేశ్వర వైభవం..!

- హర.. ని'లయకారుడు శివుడు
- శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
- నేడే మహా శివరాత్రి పర్వదినం

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 7 (నినాదం న్యూస్ )** ఆద్యంత రహితుడు, నీలకంఠుడు, నిర్వికారాకారుడు, లయకారుడు ఇలా ఎన్ని నామాలతో కొలిచినా భక్తుల కటాక్షించే పరమశివునికి ఎంతో ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి నేడు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో మహారాత్రి శోభ అంబరాన్ని అంటింది. ఆలయాన్ని చూడముచ్చటగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. శివరాత్రి రోజు శివుడు విశేష పూజలందుకుంటాడు. పరమ శివుడు లింగరూపంలో ఉద్భవించిన రోజు మహా శివరాత్రి అని శివపురాణం చెబుతోంది. ఈరోజును శివుడి జన్మదినంగా భావిస్తారు. పగలు.. రాత్రి ఉపవాసం ఉండి, రాత్రికి జాగరణ చేయాలని, యథాశక్తి శివుడిని పూజించాలని భక్తులు ఆశిస్తారు. ఇలా చేస్తే.. ఏడాదిపాటు స్వామిని పూజించిన ఫలం దక్కుతుందని విశ్వాసం. నేడు మహా శివరాత్రి. జిల్లాలోని శైవ క్షేత్రాలు ఉత్సవాలకు సిద్ధమయ్యాయి.

### శివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు

8న ఉదయం 5 నుండి సామూహిక అభిషేక ఉపవాస దీక్షలు సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ. రాత్రి 12 గంటలకు


లింగోద్భవ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం. 9 ఉదయం 7.25 నిమిషాలకు శ్రీకేతకి సంగమేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ.

### పవిత్రమైన రోజు : పురోహితులు నాగరాజు స్వామి



మహాశివరాత్రి అత్యంత పరమ పవిత్రమైనది. ఈరోజున ఉపవాసం,శివార్చన, జాగారణ ప్రతి భక్తులూ విధిగా ఆచరించాలి. శివుడు సర్వాంతర్యామి. ఆయన విభిన్న రూపాల్లో, విభిన్న సందర్భాల్లో అభయమిచ్చే ఆది దేవుడు. నీలకంఠునిగా, అర్ధనారీ శ్వరునిగా, మహేశ్వరునిగా, పరమేశ్వరునిగా, శంకరునిగా, భస్మాంగదునిగా ఇలా వందల రూపాల్లో భక్తులు దర్శించినా, శివరాత్రి వేళ లింగేశ్వరునిగా ఆయనను పూజించుకోవాలి. శివ భక్తులు శివ తత్వాన్ని కలిగి ఉండడమే శివపూజ. శివరాత్రి రోజున ఉపవాసం ఉండాలి. శివనామ స్మరణతో జాగారణ చేయాలి. లింగోద్భవ వేళ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించాలి. పూజా విధానం, మంత్రాలు తెలియకపోయినా శివనామ స్మరణతో ఉపవాసం, జాగారణం, బిల్వార్చన, అభిషేకం లాంటి వాటిల్లో పాల్గొంటే శివాను గ్రహం లభించినట్లే.

### పూజలతో పుణ్యఫలం : పురోహితులు శివ స్వామి



పరమశివునికి మహాశివరాత్రి పర్వ దినం ఎంతో ప్రీతికరమైన రోజు. భక్తులు నియమనిష్టలతో ఆ నీలకం ఠునికి పూజలు చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుంది. సంగారెడ్డి లోనిశ్రీ కేతకి సంగమేశ్వరుడు మహిమగల దేవుడు కోరినంతనే భక్తులకు కోరికలు తీర్చే మహా శివుడే కేతకి సంగమేశ్వరుడు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సంగమేశ్వరుని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.

## పేట మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అపర్ణ పాటిల్



**సదాశివపేట మార్చ్ 7(నినాదం న్యూస్):** సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌గా అపర్ణ పాటిల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో సర్వమత ప్రార్థనలు నిర్వహించి. అనంతరం మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ ఉమా, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ అధికారులు. అపర్ణ పాటిల్ మాట్లాడుతూ మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, కౌన్సిలర్లు,కో ఆప్షన్ నెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సీలింగ్ భూములను ప్రైవేట్ భూములుగా మార్పిడి చేయొద్దు

- దుండిగల్‌లో 100 కోట్ల భూములు మాయానికి భారీ స్కెచ్.
- బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా. ఎస్ మల్లారెడ్డి సమక్షంలో ప్రభుత్వ సీలింగ్ భూములు పరిశీలన.
- ప్రభుత్వ సివిలిగ్ భూములు పరిరక్షించాలి.
- ప్రైవేట్ వ్యక్తులకు "డీ" నోటిఫైడ్ ఆపాలి.



**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సి పల్ దుండిగల్ గ్రామంలో 106.07 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూములను "డి" నోటిఫైడ్ ద్వారా ప్రైవేట్ భూములుగా మార్చే ప్రయత్నాలను అధికారులు నిలిపివేయాలని, ప్రభుత్వ సీలిం గ్ భూములను కాపాడి ప్రజాప్రయోజన కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్స్ మల్లారెడ్డి అధికారులకు సూచించారు. దుండిగల్ మున్సిపల్ దుండిగల్ గండి మైసమ్మ మండలం దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 284నుండి 285 వరకు 321నుండి 325 వరకు 330, 335, 345,లతో పాటు 358 నుండి 362 వరకు 423 నుండి 426 సర్వే నెంబర్లలో మొత్తం 106-07 ఎకరాల ప్రభుత్వ భూమి సీలింగ్ భూమిని ప్రైవేటు భూముల మార్పిడికి సంబంధించిన విషయంపై ఆయన స్థానిక పార్టీ ముఖ్యఅతితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ సీలింగ్ భూములను "డి" నోటిఫైడ్ విధానం ద్వారా ప్రైవేట్ వ్యక్తుల పేరున మార్పిడి చేస్తే సుమారు 100 కోట్ల రూపాయల భూములు కబ్జాదారుల పాలవుతాయని దీనిని ప్రభుత్వం వెంటనే డి నోటిఫైడ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చేయటానికి ఎటువంటి ప్రత్యేక నిబంధనలు, చట్టాలు లేవనీ "డి" నోటిఫై ని వెంటనే రద్దు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిజెపి శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ సీలింగ్ భూముల విషయంపై గురువారం బిజెపి నేతలు దుండిగల్ గ్రామంలో ఆ భూమినీ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మల్లేష్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు ఆకుల విజయ్ సాయి, ఆకుల మల్లేష్, దొడ్ల కృష్ణ, భాను ప్రసాద్ , తల్లారి రాజు దుండిగల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 2004 ముందు నోటిఫికేషన్ల ద్వారా నియమైన వారికి ఓపిఎస్ వర్తింప చేయాలి

- డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి
- మెమో 57ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలి



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్):** 2004 సెప్టెంబర్ ముందు నోటిఫికేషన్ల ద్వారా నియమాకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు ఎం సోమ శేఖర్, దుర్గం నర్సింలు ప్రతాప్ సింగ్, విఠల్ తదితరులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టిపిటిఎఫ్ వారు రాష్ట్ర కౌన్సిలర్ సోమ శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మెమో 57 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ విషయంలో ఉద్యోగ ఉపా ధ్యాయ సంఘాలు గత ప్రభుత్వ పెద్దలకు అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని. ప్రస్తుత ప్రభుత్వమైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు..

## సామాన్య రైతు భూములకు రక్షణ ఏది ?


- ఇష్టా రీతిన వ్యవహరిస్తున్న అధికారులు
- పట్టా దారులకు తెలియకుండానే భూమిలో నుండి రోడ్డు వేస్తున్న వైనం
- ఇదేమని ప్రశ్నించే రైతులకు నిర్లక్ష్యంగా సమాధాన మిస్తున్న అధికారులు



**సంగారెడ్డి జిల్లా మార్చి 7 (నినాదం న్యూస్):** సామాన్య రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుంది. బడా బాబుల కోసం సామాన్య రైతులను బలి చేస్తున్న అధికారులు. ఇలాంటి సంఘటననే,సర్వే నంబర్ 960/ఈ/1 భూమిలో పట్టా దారున్ని కనీసం సంప్రదించకుండా అతని భూమిలోనుండి రోడ్డు వేస్తున్న వైనం సంగారెడ్డి జిల్లా కలబ్గూర్ గ్రామ శివారులో జరిగింది. ఎవరి భూమి ఐతే మాకేంటి మేము మాకు ఇష్టం వచ్చినట్టుగా మేము చేస్తాం మమ్మల్ని అడిగేవారు లేరు అంటూ చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు. ఇదంతా చూస్తుంటే బడా బాబుల కోసమే ఇదంతా చేస్తున్నారేమో అన్న అనుమానాలకు తావిస్తున్నదని బాధితులు అభిప్రాయపడుతున్నారు. ఇదేమిటని అధికారులను వివరణ కోరగా పట్టా దారులకు అందరికీ చెప్పి వారి అనుమతి తోనే ఇదంతా చేస్తున్నాం అంటూ అబద్ధపు మాటలు చెప్తున్నారు. ఒకవైపు రైతులకు ఇష్టం లేని పనులు చేయొద్దని మాటలు చెప్తూనే ఇలాంటి పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# మణుగూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**మణుగూరు, మార్చి 8 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరులో గురువారం ఉదయం ఫస్ట్‌క్లాస్ మేస్టేట్ కోర్టులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోర్టు జడ్జి వెంకటేశ్వర్లు వారి సిబ్బంది పాల్గొనగా వేడుకలను పురస్కరించుకొని జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు ఎప్పుడు ఆదర్శవంతులే ఏ రంగంలో కూడా భయపడ కుండా అన్నిరంగాల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలకు అన్నిరంగాల్లో న్యాయం జరిగేందుకు చట్టాలు రక్షణ కవచంగా ఉంటాయన్నారు. సమాజంలో మహిళ విలువ ఎనలేనిదని సృష్టికి మూలం స్త్రీ అని ఆమెలేని సమాజం లేదన్నారు. స్త్రీ అమ్మగా అక్కగా చెల్లిగా తల్లిగా ఉంటూ సమాజానికి కృషి చేస్తుందన్నారు. మహిళలకు అన్యాయం జరిగినప్పుడు సమాజం మొత్తం ఆమెకు అండగా నిలబడితే చట్టపరంగా న్యాయపరంగా తగిన న్యాయం జరుగుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదిగా మహిళలకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. ముఖ్యంగా సమాజంలో విద్యార్థులు యువత ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. నిరుపేద మహిళలకు ఉచిత న్యాయసేవలు అందించేం దుకు ప్రత్యేక లాయర్లు ఉంటున్నారని వారి సేవలను వినియోగించుకోవాలని ఆమె అన్నారు. బార్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ సృష్టికి మూలం స్త్రీ ఎక్కడైతే మహిళను గౌరవించబడుతుందో అక్కడ స్వేచ్ఛ సమానత్వము వ్యక్తి స్వేచ్ఛ భావ స్వేచ్ఛ లభిస్తుందన్నారు. ఓ మహిళ జననం నీవే గమనం నీవే కర్తవు నీవే ఈజగమంతా నీవే అందుకే దేవుడు కూడా అన్నిచోట్ల ఉండలేక స్త్రీ రూపంలో సమాజానికి బహుమతిగా ఇవ్వటం జరిగిందన్నారు. మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది పురుషులతో సమానంగా ఉద్యోగాలలో అనేక హోదాల్లో మహిళలే శాతం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్ర మంలో మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

## ఉమెన్ లీడర్ షిప్ అవార్డ్స్ అందుకున్న ఆభేదా భాను



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్):** నోవాటెల్ హైటెక్ సిటీ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ నుండి మెప్మా ఆర్పీ, చేయూత ఫౌండేషన్ ఎన్.జి. ఓ అభేద బాను. ఉమెన్ లీడర్షిప్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగల్ ఉమెన్ గా ఉండి మహిళ సంఘాల స్త్రీనిధి, బ్యాంకు లింకేజ్ సహకారంతో వ్యాపారం ప్రారంభించి, అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తూ, చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ , అన్నదానం, మరియు కోవిడ్ లో క్వారంటైన్ లో ఉన్నవారికి అన్నదానం మరియు కూరగాయల పంపిణీ పేదవాళ్లకు కావలసిన దుప్పట్లు మరియు ఆహార పదార్థాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా మహిళ దినోత్సవం రోజూ రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ సందర్భంగా కార్యదర్శి గా అవార్డ్ అందుకున్న అభేద బాను కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రికి పరామర్శ



**ఖానాపూర్, మార్చ్ 7 (నినాదం న్యూస్):** మాజీ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి గారిని పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,సోదరులు హన్మంత్‌రెడ్డి కొన్నిరోజులక్రితం మృతి చెందగాఈరోజు బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నిర్మల్‌లోని వారి నివాసంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు రాము నాయక్, సీనియర్ నాయకులు కల్వ కుంట్ల నారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలిల్, పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు, తదితరులు ఉన్నారు.

## ప్రార్థనల కోసం తగిన ఏర్పాట్లు చేయాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద




**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం న్యూస్):** ముస్లింల పవిత్ర రంజాన్‌మాసం ప్రార్థనల కోసం ప్రార్థన స్థలాల వద్ద పరిశుభ్ర తతో కూడిన ఏర్పాటు చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు నియోజకవర్గానికి చెందిన అన్ని విభాగాల అధికారులు పలువురు మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజాన్‌పండుగ ఏర్పాట్లపై సమావేశం నిర్వహిం చారు. పలువురు మత పెద్దలు రంజాన్ పండుగ పురస్కరించుకొని కల్పించవలసిన సదుపాయాలను అధికారుల దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన అధికారులు ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ప్రార్థన మందిరాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా వీధిదీపాలు, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం వంటి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, మైనార్టీ సోదరులు, టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9న యూనివర్సిటీ సాధనకు ఛలో బొల్లేపల్లి

**యాదాద్రి భువనగిరి జిల్లాను రావి నారాయణరెడ్డి జిల్లా మార్చాలి**
**-సినీ నటుడు పంజాల జైహింద్ గౌడ్**

**భువనగిరి, మార్చి 6 (నినాదం)** భూమికోసం భుక్తి కోసం అణగారిన ప్రజల కోసం సామాజిక ఉద్యమాలను నిర్వహించిన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి పేరిట భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో 100 ఎకరాల స్థలంలో ఎడ్యుకేషనల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జైహింద్ గౌడ్ రావి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడు దోపిడి వ్యవస్థ పై అన్యాయాలను అక్రమాలను పై ప్రజలను విముక్తికై పోరాడిన యోధుడు రావి నారాయణరెడ్డి అని అన్నారు ప్రజల కోసమే తన చివరి శ్వాస వరకు పోరాడిన మహా గొప్ప నాయకుడని ప్రజాస్వామ్య పద్ధతిలోనే దేశంలోనే అత్యధిక ఓట్లు సాధించిన సాధించిన సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాకు దేశ చరిత్రలో గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో దేశంలోనే ప్రధానమంత్రి



జవహర్లాల్ నెహ్రూ కంటే ఐదు లక్షల మెజార్టీతో సాధించి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారని అన్నారు. దేశ రాజకీయాల్లో పెట్టుబడి వర్గంలోనే అనుకూలంగా మారాయని నేటి సమాజంలో పేదవర్గాలు రాజకీయాల్లో రాలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. బిసి ఓ బి సి ఎంపీసీలకు రాజకీయంగా జనాభా ప్రతిపాదికంగా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రావి నారాయణరెడ్డి పేరిట యూనివర్సిటీ సాధనకు ఈనెల 9న బొల్లెపల్లిలో నిర్వహించే ఒకరోజు దీక్షకు పార్టీలకతీతంగా ప్రజా సంఘాలు నాయకులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీలు రాజకీయ పదవులు యాచకుల వల్లే అడుక్కోవడం కంటే సమిష్టిగా పోరాటాలు నిర్వహించి రాజకీయ హక్కులను సాధించుకొని రాజాధికార దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. భవిష్యత్ తరాలకు రావి నారాయణరెడ్డి చరిత్రను తెలిపే విధంగా వారి స్వగ్రామంలో యూనివర్సిటీని నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందెల శ్రీను, పట్కారి సత్యనారాయణ, కానుకుంట్ల బాబురావు, గుంతకల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దీక్ష కరపత్రాలను ఆవిష్కరించారు.

## ప్రజల శాంతిభద్రతలే మాకు ముఖ్యం

- సిఐఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్.
- ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి
- హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో గురువారం నాడు జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విలాసాగర్ కోరపల్లి గ్రామలలో హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జమ్మికుంట పట్టణ సిఐ వి రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చినందు సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీ.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించను న్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, జమ్మికుంట ఇన్స్పెక్టర్ రవికుమార్, సురేష్ ( ఆర్.ఐ. అడ్మిన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా శక్తి మరింత ముందుకు సాగాలి..

**మహిళాభివృద్ధి దేశాభివృద్ధికి సోపానం... కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం న్యూస్):** మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పటు సమానంగా రాణిస్తున్నారని ఇతరుణంలో మహిళా శక్తి మరింత ముందుకు సాగాలని సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తెలిపారు. సుభాష్ నగర్ ఓం జెండా వద్ద ఉన్న సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి దేశాభివృద్ధి అని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని స్త్రీల విజయాన్ని గుర్తిస్తూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం మహిళల విజయాలకు మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం మహిళల విజయాలకు నిదర్శనం అన్నారు. ఈ



సృష్టి కి మూలం ఒక స్త్రీ అని, స్త్రీ కి భూమికి ఉన్నంత ఓర్పు ఉంటుందని కార్పొరేటర్ తెలిపారు. జీవితాన్ని సృష్టించే ఈ మనోహరమైన శక్తి స్త్రీలకు మాత్రమే ఉన్నదని వాపోయారు. ప్రస్తుత కాలంలో ప్రతి రంగంలో మహిళలు ఔన్నత్యాన్ని సాధించడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి, వారికీ కావలసిందల్లా ప్రజలలో గుర్తింపు. మహిళల శక్తిని గుర్తించి, వారు కోరుకున్నది ఏదైనా చేయగలరని ప్రపంచానికి నిరూపించడంలో వారికి సహాయపడాల్సిన గొప్ప సమయం ఇది అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినిలకు, విచ్చేసిన విద్యార్థుల తల్లి తండ్రులకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు సందర్భంగా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుమార్తె రాజ్యలక్ష్మి,డివిజన్ బి ర్ స్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ, డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి పద్మావతి, వరలక్ష్మి రేఖ, విజయ్ ప్రభాకర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07( నినాదం న్యూస్):** ఎలక్టోరల్ బాండ్ పథకం ద్వారా కార్పొరేట్ సంస్థలకు బిజెపి ఎస్బిఐ బ్యాంక్ ద్వారా గత ఐదు సంవత్సరాలలో విడుదల చేసిన నిధుల వివరాలను దేశ ప్రజలకు చెప్పాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ బ్రాంచ్ వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. బిజెపి చట్ట విరుద్ధంగా సేకరించిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని పలుమార్లు కాంగ్రెస్ పార్టీ కోరినప్పటికీ ఎస్బిఐ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా నాయకులు పోలగాని బాలు గౌడ్, గండూరి రమేష్, మాణిక్యం, వెంకన్న, కొండపల్లి దిలీప్ రెడ్డి, అభినయ్ బచ్చుల కూరి శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, శబరినాథ్, ఇతరులు పాల్గొన్నారు.

## టెట్ అర్హత లేకున్నా ప్రత్యేక డీఎస్సీకి మేము అర్హులమే

**డిఎడ్ అభ్యర్థి బెలంకొండ సతీష్ గౌడ్...**



**కోదాడ,మార్చి 7(నినాదం న్యూస్):** రిహాబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్.సి.ఐ)1992 చట్టం ప్రకారం టెట్ అర్హత లేకున్నా ప్రత్యేక డీఎస్సీకి డీఎడ్(స్పెషల్ ఎడ్యుకేషన్) అభ్యర్థులు అర్హులేనని బెల్లంకొండ సతీష్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఇటీవల డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని,మార్చి నెల 4వ తేదీ నుంచి దరఖాస్తు సేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిం చిందని వారు అన్నారు. ఆర్ సి ఐ చట్టం 1992 ప్రకారం డి.ఎడ్ అభ్యర్థులు టెట్ అర్హత లేకుం డానే నేరుగా ప్రత్యేక డీఎస్సీ పరీక్షకు అర్హులని చట్టంలో పేర్కొనబడిందని వారు తెలిపారు. బిఎడ్ తో పాటు డిఎడ్ అభ్యర్థులు కూడా డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవాలంటే టెట్‌లో అర్హత సాధిస్తేనే అర్హులని ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ లో పేర్కొన్నాదాన్ని ఖండిస్తున్నామని ఈ సంద ర్భంగా వారు అన్నారు."ప్రత్యేక అవసరాల కోసం పాఠశాల' విద్యార్థు లకు మాత్రమే డీఎడ్ అర్హత ఉన్నవారు విద్యను బోధిస్తారు. సాధారణ పాఠశాల విద్యార్థులకు వారు విద్యను బోధించారు. కావున డీఎడ్ అభ్యర్థులకు టెట్ అర్హత లేకుండానే డీఎస్సీకి అర్హత కల్పించాలని వారు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలలో పుట్టి ఎటువంటి ఆదాయ వనరులు లేకుండా, వెనుకబడిన ఆర్థిక పరిస్థితితో కొట్టుమిట్టాడుతూ సుమారు 10-15 సంవత్సరాల నుంచి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న డి.ఎడ్ నిరుద్యోగ అభ్యర్థులు వేలలో ఉన్నారని వారికి టెట్ ను మినహాయించి ప్రత్యేక డీఎస్సీలో అర్హత కల్పిస్తున్నట్టు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ధరణి సహాయ కేంద్రం ఏర్పాటు

**హెల్ప్ డెస్క్ ద్వారా రైతులు సమస్యలను పరిష్కరించుకోవచ్చు**

**ఎమ్మార్వో రవికుమార్**




**కోదాడ,మార్చి 7(నినాదం న్యూస్):** ధరణి పోర్టల్ ద్వారా భూ సంబంధిత సమస్యలు పరిష్కారం పై రైతుల సందేహాలు నివృత్తి చేసేందుకు, సలహాలు, సూచనలు అందించేందుకు అనంతగిరి రెవెన్యూ కార్యాలయంలో ధరణి సహాయ కేంద్రం(%ష్ట్రవశ్రీజూ ఎవంవ%) ఏర్పాటు చేసినట్లు అనంతగిరి ఎమ్మార్వో రవికుమార్ గురువారం తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ధరణి సహాయ కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్ మాధవిని నియమించినట్లుగా తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకుని పెండింగ్ భూ సమస్యలపై ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ ద్వారా ముఖ్యంగా వ్యవసాయ భూముల మ్యుటేషన్, సర్వే నెంబర్‌లు, విస్తీర్ణం, నిషేధిత జాబితా తొలగింపు లాంటి సమస్యలు పరిష్కారంకు వెబ్ సైట్ చెక్ చేస్తారన్నారు. ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలి, ఏ డాక్యుమెంట్‌లు జత పరచాలి తదితర విషయాల పై రైతులకు అవగాహన కలిగించి వారి సందేహాలు నివృత్తి చేస్తారని వెల్లడించారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రంజాన్ మాసంలో సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల, మార్చి 07(నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనారిటీలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలను నుండి వచ్చిన ముస్లిం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రార్థన మందిరాల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, ముఖ్యంగా ప్రార్థన సమయంలో సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని, అవసరమైన పక్షంలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని అన్నారు. ముఖ్యంగా పాలు, వంట గ్యాస్ సరఫరాలో సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఉపవాస దీక్షల సందర్భంగా రాత్రి వేళల్లో వ్యాపారాలు కొనసాగించు కొనుటకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఇఫ్తార్ సమయంలో రోడ్లపై తయారు చేయు తినుబండారాల రుచులను, పరిశుభ్ర తలను తనిఖీ చేయాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని మసీదు లకు వెళ్లే దారులను శుభ్ర పరచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఫాగింగ్ చేయాలని మునిసిపల్, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ సందర్భంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, అవసరమైన వారు ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్య తెలుపవచని అన్నారు. మసీదు, కబరస్తాన్ ల వద్ద హై మాస్ లైట్ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. స్లాటర్ హౌజ్ నుండి పనికిరాని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ ను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, సమస్యలు వచ్చినప్పుడు అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించి కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, డి.ఎస్.పి. రఘు చందర్, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోటగుళ్ళులో శివ కళ్యాణ మహోత్సవం

- మూడు రోజులపాటు కార్యక్రమాల నిర్వహణ
- పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గణపురం మండలకేంద్రంలోని కోటగుళ్లు ముస్తాబయ్యాయి. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నేడు శుక్రవారం ఉదయం గణపతి పూజతో కార్యక్రమా లు ప్రారంభం కానున్నాయి. సాయంత్రం ఏడు గంటలకు శివ కళ్యాణ మహోత్సవం జరగనుంది. కళ్యాణ మహోత్సవ క్రతువును ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు నిర్వహించనున్నారు. శివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరాత్రి పర్వదినం అనంతరం శనివారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ ఆదివారం సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు, హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులతో పాటు, పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ ప్రసాద్, భూపాలపల్లి జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దుమ్మాటి నరేష్ కుమార్ లక్ష్మి, పెద్దపల్లి ధర్మారం తహసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు హాజరుకానున్నారు. శివరాత్రి జాగరణకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## కురవి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

- కురవి ఆలయ ఈవో సత్యనారాయణ



**డోర్నకల్, మార్చి 7 (నినాదం న్యూస్)**
కురవి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు మహబూబాబాద్ జిల్లా,కురవి మండలం,కురవి గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయ ఈఓ సత్యనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడవ తారీకున గురువారం అంకురార్పణ,8వ తారీఖున స్వామివారి కల్యాణోత్సవం,11న తెప్పోత్సవం, 13వ తారీకు రథోత్సవం,14 తారీకున బండ్లు తిరుగుట 22 తారీకు16 రోజుల పండుగతో జాతర ముగుస్తుందన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ పర్యవేక్షణలో కురవి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు.భక్తుల సౌకర్యార్థం కురవి గ్రామమంతా శానిటేషన్ చేశామని,విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో లైటింగ్,కురవి దేవాలయానికి భక్తులు వచ్చేందుకు ఆర్టీసీ అధికారుల సహకారంతో అన్ని రహదారులకు ప్రభుత్వ బస్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోగలరని కోరారు.స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

## నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
నలగొండ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికలలో వ్యూహ రచనలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో చింత వినయ్ బాబు, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ ఇతరులు పాల్గొన్నారు.

## చైతన్యవంతమైన సమాజంలో మహిళలదే కీలక పాత్ర

- మహిళలు అబలలు కాదు సభలు అని నిరూపించుకోవాలి...
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్



**కోదాడ, మార్చి 7 (నినాదం న్యూస్)**
చైతన్యవంతమైన సమాజ నిర్మాణంలో మహిళల దే కీలక పాత్ర అని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఉన్నత విద్యావంతులు కావాలని విద్య తోనే వికాసం కలుగుతుందన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని అప్పుడు కుటుంబం అభివృద్ధి చెందుతతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆధిపత్యం సాధించి మహిళలు అబలలు కాదు సబలలు అని నిరూపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ మహిళ కౌన్సిలర్లను మహిళా పారిశుద్ధ్య కార్మికులు , ఆర్పీలు, మున్సిపల్ మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు కొల్లా.ప్రసన్న లక్ష్మీ , తిపిరిశెట్టి. సుశీల, మేదర. లలిత, కట్టెబోయిన. జ్యోతి, క్రరీ. శివ,బెజవాడ. శిరీష, కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక. జానకి మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం భవనాన్ని గోదాంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రము లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని, గోదాం ని పాక్స్ ఛైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. అనంతరం అదే భవనంలో డిసిసిబి బ్యాంక్ నిర్మాణం కోసం గదులను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, చైర్మన్ కుందుకూరి చంద్రమోహన్, ఎంపిపి కేతపాక సునీత, స్థానిక కార్పొరేటర్ గూరుమూర్తి శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్స్, ఏ వో అనురాధ, రైతులు సంఘాల నాయకులు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుదాం




**కోదాడ టౌన్, మార్చి 7 (నినాదం న్యూస్)**
కొమరబండ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా గ్రూప్ మీటింగు నిర్వహించి మహిళల హక్కుల కోసం పోరాడి అశువులు బాసిన వీర వనితలకు నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు మద్దెల సరిత మాట్లాడుతూ సమాజంలో సగ భాగమైన మహిళలు నేటికీ ఇంటా, బయట, పని ప్రదేశాల్లో అన్ని రకాలుగా వివక్షతలు, అవమానాలు, అణిచివేత, అసమానతలను అనుభవిస్తున్నారని ఆవేదన వెల్లిబుచ్చారు. ఆడవారిని ఒక వస్తువుగా చూస్తున్న పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పితృ స్వామిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని ఎద్దేవా చేశారు. బేటి బచావో అనేది మాటలకే పరిమితమైందని సమాజం తలదించుకునే విధంగా ఆడవారిని నగ్న ప్రదర్శనలు చేయిస్తున్న దృశ్యాలు దేశంలో జరుగుతున్న ప్రభుత్వం నుండి సరైన స్పందన కరువైందని అన్నారు. మహిళలు మరింత చైతన్యవంతం కావాలని అన్ని రకాల అసమానతలపై జరిగే ఉద్యమాలలో ముందు బాగాన ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మద్దెల నాగమ్మ, రుంజా లక్ష్మమ్మ, మద్దెల నాగమణి, అనప రోజా, గొబ్బి మేరెమ్మ, రేణుక, సోమమ్మ, రాణి, అన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యాసరచనతో మేధో శక్తి పెంచుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
విద్యార్థులు వ్యాసరచన పోటీలతో మేధోశక్తిని పెంచుకోవాలని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.వి.వెంకటేషులు అన్నారు. మంగళవారం జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన మానస, కీర్తి, అనిత, రేణుక విద్యార్థులను గురువారం ఆయన చాంబర్ లో అభినందించారు. అంతకుముందు విద్యార్థులు జిల్లా అదనపు కలెక్టర్ లత చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అనంతరం విద్యార్థులకు అధ్యాపకులు, స్నేహితులు, శుభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబంలో మహిళదే శక్తివంతమైన పాత్ర..

- మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల



**కోదాడ టౌన్, మార్చి 7 (నినాదం న్యూస్)**
అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేనిప్రమీల అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కమిషనర్ రమాదేవితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడ, మగా అనే వివక్ష చూపకుండా పెంచాలని అన్నారు. ఓర్పు, సహనం మహిళలకు వరం లాంటిది అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు చూపి పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ మహిళ కౌన్సిలర్లను మహిళా పారిశుద్ధ్య కార్మికులు , ఆర్పీలు, మున్సిపల్ మహిళ ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లా ప్రసన్న లక్ష్మీ , తిపిరిశెట్టిసుశీల, మేదరలలిత, కట్టెబోయిన జ్యోతి, కర్రీ శివ,బెజవాడ. శిరీష, కోఆప్షన్ సభ్యురాలు వంటేపాకజానకి మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి



**డోర్నకల్, మార్చి 7 (నినాదం న్యూస్)**
మహబూబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన మహిళలకు మరిపెడ మండల సీడీపీఓ శిరీష ఆధ్వర్యంలో బెస్త సంపూర్ణకు శాలువాలతో సన్మానం చేశారు.ఈ సంధర్భంగా సీడీపీఓ శిరీష మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగం నిర్వహణలో బెస్త సంపూర్ణ సేవలు మరువలేనివని అన్నారు.మహిళలు ఇంటి పనుల్లో చురుకుగా పాల్గొంటూనే సమాజ సేవలో ముందుండాలని,ప్రస్తుత సమాజానికి మహిళల సేవలు ఎంతో అవసరమని ఎందరో మహిళలు ఉన్నతమైన ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని,మహిళలు రాజకీయ రంగంలో,ప్రముఖ కంపెనీల్లో కూడా వారి వారి ప్రతిభ కనబరుస్తున్నారని,అన్ని రంగాల్లో మహిళల చురుగ్గా పాల్గొన్నప్పుడే సమాజంలో మహిళలకు మంచి గుర్తింపు,సమాజంలో మార్పు సాధ్యమవుతందని అన్నారు.అనంతరం సన్మాన గ్రహీత బెస్త సంపూర్ణ మాట్లాడుతూ మా సేవలు గుర్తించి సన్మానం చేసినందుకు సంతోషకరంగా ఉన్నదని,మున్ముందు నాకు సాధ్యమైన మేరకు సేవా కార్యక్రమాలు చేస్తామని,అలాగే మమ్ముల్ని సన్మానించి సీడీపీఓ శిరిషకి,సన్మానంలో పాల్గొన్న నాపై అధికారులకు,నాతోటి ఉద్యోగులకి,మహిళా లోకానికి నా హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నానని అన్నారు.

## మోడీ సర్కార్‌కు కొమ్ముకాస్తున్న ఎస్‌బీఐ బ్యాంకులు




**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి కేంద్రము లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ముందు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుప్రీం కోర్టును మరింత సమయం కోరడాన్ని, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన అవాస్తవ లావా దేవీలను దాచడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)ని కవచంగా వాడుకోవడాన్ని, నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ, హసన్ పర్తి మండల పరిధి లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన



**నూతనకల్, ఫిబ్రవరి 7 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని గురువారం నూతనకల్ ,యెడవెల్లి, తాళ్లసింగారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురుతర బాధ్యత నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి తమదైనశైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవార్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, యాదగిరి,సురేష్ కుమార్, సిఆర్పి వీరస్వామి, ఉపాధ్యాయులు రేపాక లింగయ్య, గిరి, శ్రీదేవి, రామాచారి, శాంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సీసీ రోడ్లతో తండా అభివృద్ధి

**డోర్నకల్, మార్చి 7 (నినాదం న్యూస్)**



మెరుగైన రోడ్ల వ్యవస్థతో తండాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని కాంగ్రెస్ నాయకులు విజయ్, సోమా, మహేష్ నాయక్ అన్నారు. మరిపెడ మండలం దంట్లకుంట తండా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సహాయ సహకారాలతో తండాల్లో అవసరమైన చోట సీసీ రోడ్లు వేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తండాల రూపురేఖలు మారుస్తామన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్,తండా కాంగ్రెస్ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలి

- డిఆర్‌డిఓ నాగిరెడ్డి

**చింతపల్లి, మార్చి 7 (నినాదం న్యూస్)**
మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలని డిఆర్డిఓ టి. నాగిరెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం 2022 -23 సంవత్సరానికి గాను రెండు కోట్ల 63 లక్షలతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలని అన్నారు. కొన్ని గ్రామాల్లో హరితహారం పథకం కింద పెంచిన మొక్కలు 90 శాతం అభివృద్ధి చెందడం పట్ల ఆయన అభినందించారు. అదేవిధంగా అవెన్యూ ప్లాంటేషన్ లో చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి కొత్త మొక్కలు నాటాలని ఆయన ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రికార్డులను విధిగా రాయాలని ఆయన అన్నారు. వర్క్ ఫైల్ లేకుండా ఏ పని చేయరాదని ఆయన సూచించారు. ఏది ఏమైనా గ్రామాల్లో జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ కే. నవీన్ కుమార్, ఏ పీ ఓ .రవీందర్, ఎంపీడీవో సి. సుజాత, ఎస్. ఆర్. పి.వెంకన్న, ఏపీఓ. శౌరి రెడ్డి, అంబుడ్స్‌మెన్ మహమ్మద్ గోరీ, విజిలెన్స్ విభాగం ఫయాజ్, ఎంపీ ఓ. ప్రవీణ్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో పార్వతి పరమేశ్వర విగ్రహాల ఆవిష్కరణ

- హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్

**మిర్యాలగూడ, మార్చి 7 (నినాదం న్యూస్)**
నేడు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పట్టణంలోని చైతన్య నగర్ బోటింగ్ పార్క్ శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నందు నూతనంగా నిర్మించిన పార్వతి పరమేశ్వర విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథులుగా జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరవుతారని, మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరడం జరుగుతుందని,కావున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, వార్డ్ ఇన్చార్జి లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కిసాన్ సెల్ నాయకులు, వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనవల్సిందిగా కోరింది.

## తక్షణమే ఎస్‌బీఐ బీజేపీ అక్రమ విరాళాల వివరాలు వెల్లడించాలి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అన్ని పార్టీల ఎలక్ట్రికల్ బాండ్ పథకం వివరాలను వెల్లడించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెప్పినప్పటికీ బీజేపీ అక్రమ లావాదేవీలను బయట పెట్టక పోవడం ప్రజలను మోసం చేయడమేనని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద గల ఎస్ బీఐ బ్రాంచ్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2017 నుండి రాజకీయ పార్టీలు తీసుకున్న ఎలక్ట్రికల్ బాండ్ (విరాళాలు) వివరాలను బహిర్గతం చేయాలని ఎలక్షన్ కమిషన్ కు 6 మార్చి 2024వ తేదీ వరకు అప్పగించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు తెలియజేసినప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజెపి విరాళాల వివరాలను ఇంకా అందించలేదని ఆయన అన్నారు. వెంటనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2017 నుండి బిజెపి యొక్క ఎలక్ట్రికల్ బాండ్ (అక్రమ విరాళాల) యొక్క వివరాలను బహిర్గతం చేయాలని మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు తదితరులున్నారు.

## మహిళా హక్కుల రక్షణ సాధికారతకు ఉద్యమిద్దాం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**



సనాతన సంస్కృతి సాంప్రదాయాల పేరుతో మను వాదం పేరుతో ఆధునిక మనువాదులు దళిత, ముస్లిం మైనారిటీ మహిళలను అణిచి వేయడం జరుగుతుందని మతకలహాల పేరుతో మహిళలు నిత్యం హింసింపబడుతున్నారని వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి విమర్శించారు.గురువారం హన్మకొండ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు రాస మల్ల దీన అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, మహిళా సమాఖ్య రాష్ట్ర, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మండ సదాలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ఉచిత విద్య, వైద్యంతో, పాటు ఉపాధి, ఉద్యోగ, అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రకటించిన వారి ఆర్థిక స్థితిగతులు మారవని మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి వారికి తగిన ప్రోత్సాహం రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారపు అనిత రమ, మధున మ్మ, జ్యోతి, లావణ్య, రాణి, ఆశీర్వమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి అవలంభిస్తోంది

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, మార్చి 7 (నినాదం న్యూస్)**



ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండు నాల్కల ధోరణిలో వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి విమర్శించారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలనీ లేనిపక్షంలో విలీన గ్రామాలలోని మధ్యతరగతి కుటుంబాలవారు కొనుగోలు చేసిన ఇంటి స్థలాల పై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ పై భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క లు విమర్శించి నేడు అధికారంలోకి రాగానే మాట మార్చారని దాదాపు 20వేల కోట్ల రూపాయలు సామాన్య ప్రజానీకమైన రైతులు, పేద మధ్యతరగతి వర్గాల నుంచి వసూలు చేయాలని కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. కలెక్టర్ ను కలిసిన ప్రతినిధి బృందంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీర పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్, మందడి సైదిరెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్. కనగల్ ఎంపీపీ కరీం పాషా కౌన్సిలర్ మారగోని గణేష్, సింగిల్ విండో చైర్మన్ లు, వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్.. సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో గర్భాశయ వ్యాధిని నిర్మూలించొచ్చు

- మెడికవర్ ఆసుపత్రి గైనకాలజిస్టు డా.సుష్మా నాగసూరి

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
ముందస్తు జాగ్రత్తలతో గర్భాశయ వ్యాధిని నిర్మూలించవచ్చని మెడికవర్ ఆసుపత్రి గైనకాలజిస్టు డా.సుష్మా నాగసూరి అన్నారు. గురరువారం నగరంలోని నిశిత కామర్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "రుతుస్రావ పరిశుభ్రత , హెచ్ పీవీ వ్యాక్సినేషన్" అనే అంశంపై విద్యార్థినిలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మా నాగసూరి మాట్లాడుతూ మన దేశంలో ప్రస్తుతం మహిళలను పట్టిపీడిస్తున్నవ్యాధి గర్భాశయ క్యాన్సర్ అని, ఇది మహిళల్లో 40-50 సంవత్సరాల వయస్సులో వస్తుందన్నారు. దీనికి ముఖ్య కారణం రుతుస్రవ సమయంలో పారిశు భ్రత, జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే గర్భాశయ వ్యాధి వస్తుందన్నారు. నెలసరి సమయంలో బాలికలు తగు జాగ్రత్తలు పాటించాలని, బలమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భాశయ వ్యాధి రాకుండా కాపాడుకోగలమన్నారు. గర్భాశయ వ్యాధికి హెచ్ పీవీ వ్యాక్సినేషన్ ను తీసుకోవడం ద్వారా నివారించవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం హెచ్ పీవీ వ్యాక్సినేషన్ ను ఉచితంగా అందించనుందన్నారు. ఈ వ్యాక్సినేషన్ ను 9-14 సంవత్సరాల మధ్యలోని బాలికలు మెచ్యూర్ అయిన తర్వాత హెచ్ పీవీ వ్యాక్సినేషన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ వ్యాధి రాకుండా నివారించవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంరక్షణ కోసం ప్రత్యేకత చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా కేంద్ర బడ్జెట్ లో మహిళల సంరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. మహిళలలో వచ్చే గర్భాశయ వ్యాధి నివారణ కోసం హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కై పార్లమెంట్ లో కేంద్రం బిల్లు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం తెలిపిందని మరికొన్ని రోజుల్లో ఈ వ్యాక్సినేషన్ ను ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉచితంగా అందుబాటులో ఉంచనుందన్నారు. క్యాన్సర్ వ్యాధులను నిర్మూలించడానికి, రాకుండా చూడడానికి ఏ క్యాన్సర్ కు వ్యాక్సినేషన్ లేదని కానీ గర్భాశయ వ్యాధికి మాత్రం హెచ్ పీవీ వ్యాక్సినేషన్ ఉందని దీనిని ముందస్తుగా వ్యాక్సినేషన్ సరైన సమయంలో వ్యాక్సినేషన్ తీసుకుంటే 90 శాతం వరకు ఈ వ్యాధిని



నివారించవచ్చన్నారు. అనంతరం వైద్యులు సుష్మా నగుసూరిని కళాశాల యాజమాన్యం, సిబ్బంది శాలువా మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యజ్ఞ, ఆసుపత్రి ఇంచార్జి స్వామి, మార్కెటింగ్ మేనేజర్ వినయ్ తదితరులున్నారు.

## చక్కెర ఫ్యాక్టరీ తెరవడానికి చెరుకు రైతులతో కలెక్టర్ చర్చలు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
ఎన్‌సిఎస్‌ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి రైతులు కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కృషి చేయలని రైతు నాయకులు జిల్లా కలెక్టర్ కు కలిసి వినతి పత్రం సమర్పించారు. గురువారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంది హనుమంతు తన ఛాంబర్ లో రైతు ప్రతినిధులు, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులతో చర్చలు జరిపారు.ఈ చర్చల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏకైక సహకార రంగంలో కొనసాగిన ఎన్సీఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ గా ఉందని, ఇది 1964 సంవత్సరంలో ప్రారంభమై మంచి లబలతో నడిచి వేలాది మంది రైతులను కార్మికులకు మంచి ఉపాధి లభించింది అని రైతు నాయకులు అన్నారు. ఎన్ సిఎస్ ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి ప్రభుత్వమే నడపాలని రైతులు, చెరుకు ఉత్పత్తిదారుల సంఘాలతో ఉద్యమం నడుస్తుంది. ప్రభుత్వానికి మంత్రులకు స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీ పై మొత్తం విషయాన్ని సేకరించి తమకు అందజేయాలని చెరుకు ఫ్యాక్టరీల పునరుద్ధరణ కమిటీ చైర్మన్ మంత్రి , డాక్టర్ శ్రీధర్ బాబు కలెక్టర్ ను ఆదేశించారు. ఇదే కాకుండా జిల్లాలో వరి చెరుకు పంట పై ప్రధానంగా రైతులు ఆధారపడి ఉన్నరాణి ఆరుతడి పంట బాగంగా చెరుకు పంట కూడా ఆరుతడి పంటనే అని చెరుకు పండించడానికి ఈనాటికి రైతులు ముందుకు వస్తున్నారని వారన్నారు. మంచి లాబలతో నడిచిన ఈ చెక్కరా ఫ్యాక్టరీ 2008లో ముత పడటానికి కరణం ఆనాటి పాలకులు, అవినీతి అధికారులు ప్రధాన కారణం అని వారు అన్నారు. ఫ్యాక్టరీ నడిచిన కాలంలో రైతులు ఇండ్లు కట్టుకున్నారని, తమ పిల్లలను మంచి చదువులు చదివించుకున్నారని, వారి పిల్లలకు పెళ్లిళ్లు కూడా చేశారని, ఆ విధంగా ఫ్యాక్టరీ వల్ల ఆనందం గడిపిన రోజులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి రైతులు కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కృషి చేయలని రైతు నాయకులు జిల్లా కలెక్టర్ ని కోరారు .మొత్తం విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ రాజీవ్ గాంది హనుమంతు ప్రభుత్వానికి నివేదిస్తానని అది పాజిటివ్ కోణంలో ఉంటుందని రైతులకి హామి ఇచ్చారు. ఈ చర్చల్లో రైతు ప్రతినిధులు, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య, బి. లక్ష్మారెడ్డి, బొడ్డు గంగారెడ్డి , అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, మచ్చర్ల నాగయ్య , ఆర్. పృథ్వీరాజ్ , రెడ్డి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ . లత తో కలిసి మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగతి సాధిస్తుందని తెలిపారు . మహిళలపై వివక్ష తగదని మహిళలను గౌరవించాలని సూచించారు. అనంతరం వికలాంగులకు స్కూటీలు, త్రీ వీలర్ చైర్లు వినికిడి యంత్రాలను , మూగ విద్యార్థులకు చరవాణిలను అందజేశారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



**పరకాల, మార్చి 7 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు మరియు సిసి డ్రైనేజీ పనులను పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ 21వ వార్డు పరిధిలోని సుధమల్ల సమ్మయ్య వీధిలో వార్డు ప్రజల సమస్య గమనించి , కౌన్సిల్ సమావేశంలో 14 వ ఫైనాన్స్ నిధుల నుండి 7 లక్షల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగింది. వార్డు ప్రజల సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కారానికి మరియు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , సోదా రామకృష్ణ , ఏకు రాజు , పసుల రమేష్ , మార్కా రఘుపతి . బండి సదానందం , షబ్బీర్ అలీ , పరకాల మున్సిపల్ ఏ ఈ వంశీ , మరియు వార్డు నాయకులు బొల్లె బిక్షపతి మాజీ జెడ్పిటిసి , సుధమల్ల రమేష్ , దేవు స్వామి , శ్రీధర్ రాజు , సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు లేనిదే సమాజమే లేదు..

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మాజీ సర్పంచిగా ఉత్తమ సేవలందించిన రమారెడ్యా నాయక్‌కు సన్మానం
- సమాజంలో అన్ని రంగాల్లో సగభాగమైన మహిళలు...

**డోర్నకల్, మార్చి 7 (నినాదం న్యూస్)**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం డి ఎస్ ఆర్ తండాలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన మహిళా మూర్తులకు అంగన్వాడీ టీచర్ రమాదేవి,గ్రామ పంచాయితీ కార్యదర్శి యాకూబ్ పాషా,మాజీ వార్డ్ సభ్యులు రోజాల ఆధ్వర్యంలో డీ ఎస్ ఆర్ తండ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచి రమా రెడ్యా కి శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచి రమా మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని,ఇంట్లో గృహిణిగా ఉంటూనే ఉద్యోగాల్లో పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో ప్రముఖ పాత్రల్లో మహిళలు ఉన్నారని నేటి సమాజంలో మహిళల పాత్ర లేనిది ఏ పని జరగదనే పరిస్థితిలో మహిళా లోకం దూసుకపోతుందన్నారు.మహిళలు తల్లిగా,చెల్లిగా,భార్యగా కుటుంబ వ్యవహారాల్లో సలహాదారులుగా ఉంటూనే గుణవంతురాలుగా అన్ని పనులను చేస్తూ ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా గుండెల్లో ఎన్ని భాధలున్నా ముఖంలో చిరునవ్వును చిందిస్తూ అందరినీ ఆప్యాయతతో కలుపుకుపోగల ఆదర్శమూర్తులు మహిళలని ఆమె అన్నారు.నేడు మహిళలు గాలి ఊది పొయ్యి ముట్టిచ్చిన స్థాయినుంచి నేడు గాలి మోటార్లు నడిపే



స్థాయికి ఎదిగినారని,అలాగే సమాజంలో ఎందరో త్యాగ మూర్తులు మహిళలు ఉన్నారని ప్రముఖుల స్థానాల్లో మహిళలు చాలామంది ఉన్నారని,మదర్ థెరిస్సా,ఇందిరా గాంధీ,స్వాతంత్ర సమరయోధులు చాకలి ఐలమ్మ,రాని రుద్రమదేవి ఎందరో మహిళలు వారికంటూ ప్రత్యేకమైన పేజిని లిఖించుకున్నవారు ఉన్నారని అన్నారు.ఈ మహిళా దినోత్సవం సందర్భంగా నాకు సన్మానం చేసిన మా అంగన్వాడీ టీచర్ రమాదేవి,కార్యదర్శి యాకూబ్ పాష,నీల,మాజీ వార్డ్ సభ్యురాలు రోజా,మహిళా లోకానికి నా హృధయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామ పంచాయితీ సిబ్బంది లాలూ,స్కూల్ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ శివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు

- భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం
- చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)**
గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలో నేడు శుక్రవారం జరిగే శివరాత్రి మహోత్సవ వేడుకలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 50 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# యువత నామినేషన్ వేసే వరకు ఓటర్ నమోదు చేసుకోవచ్చు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 7 (నినాదం న్యూస్)**
ఏప్రిల్, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, తుది ఓటరు జాబిత అనంతరం వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఫారం 6,7,8 ల పరిష్కారం,1500 అంతకన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ ల నుండి మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు వంటి అంశాలపై సలహాలు సూచనలు తీసుకోడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం తమవంతుగా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్ట్ ద్వారా పంపించడం జరుగుతుందనీ తెలిపారు. వచ్చిన ఫారం 6,7,8 లను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబిత తర్వాత వచ్చిన ఫిర్యాదులను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందనీ ఇప్పటివరకు 79 డబుల్ ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. వాటిని ఫారం-7 తీసుకొని తొలగించడం జరుగుతుంది. ఒకే పోలింగ్ స్టేషన్ లో 1500 అంతకన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వాటిని ఆగ్జిలరి పోలింగ్ స్టేషన్ గా మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వీపనగండ్ల, అయ్యవారిపల్లి, మియాపూర్, పాన్ గల్ మండలం నిజామాబాద్, వనపర్తి, చిట్యాల, నాగరాల, గోపాల్ పేట, తాడిపర్తి, పెబ్బేర్ మండలం రామమ్మపేట లలో అగ్జిలరి పోలింగ్ స్టేషన్ ల ఆవశ్యకతను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే చెప్పల్సిందిగ కోరారు. ఎపిక్



కార్డులు సకాలంలో ఓటర్లకు అందేటట్లు చూడాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్ ను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ వెనాచారీ, టిడిపి కే. శంకర్, సి.పి.యం మొహమ్మద్ జబ్బార్, బి.ఆర్.ఎస్ సయ్యద్ జమిల్, సి.పి ఐ రమేష్,బిజెపి నుండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, మార్చి 7 (నినాదం న్యూస్)**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తోందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేర్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. జగిత్యాల కలెక్టరేట్ లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటివి రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆధారిత కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని అన్నారు. మహిళలు పొదుపు ఎక్కువగా చేస్తారని, నిరంతరం మహిళలు ఇంటి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. శాశ్వతంగా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం మహిళా స్వయం సంఘాలకు రుణాలను అందిస్తున్నదని తెలిపారు. మహిళలు లేకుండా సమాజం లేదని, మహిళా సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఆరోగ్య విషయంలో ఎక్కువ ఇన్వెస్ట్ చేయాలని అన్నారు. సామాజికంగా, నైతిక బాధ్యతతో మహిళలు పనిచేస్తున్నారని వివరించారు. నేటి సమాజంలో ఆడపిల్లలతో ఎలా మెలగాలో ఇంటి నుండే మగ పిల్లలకు పోషకులు తెలియజేయాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వం బాలకల కోసం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసిందని, మహిలాభ్యదయం కోసం సఖీ కేంద్రాలను నెలకొల్పి బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నా యని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే కే.సంజయ్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు జీవిత దాతలు అని వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ మగవారితో ధీటుగా మహిళలు రాణిస్తున్నరని తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతీ మాట్లాడుతూ, మహిళా ఓర్పు, సహనం కలిగి ఉంటుందని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని కోరారు. రాయికల్ జడ్పీటిసి అశ్విని మాట్లాడుతూ, పురుషుల కంటే మహిళలు ముందంజలో ఉన్నారని, 50 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అనంతరం కలెక్టర్, జడ్పీటిసి, మునిసిపల్ చైర్ పర్సన్, జిల్లా అధికారిణి లు, పలు శాఖలలోని 130 మహిళా ఉద్యోగినులను ప్రశంసా పత్రం, మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారిణి వాణి, వివిధ శాఖలలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత ఎల్ఆర్ఎస్ అమలుచేయాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, మార్చి 7 (నినాదం న్యూస్)**
జగిత్యాల బి అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఎల్ ఆర్ ఎస్ ఫీజు నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ను కలిసి జగిత్యాల నియోజకవర్గము లో దాదాపు 10 వేలకు పైగా ధరకాస్తులు ఎల్ ఆర్ ఎస్ క్రింద క్రమబద్ధీకరణ కొరకు పెండింగ్ లో ఉన్నవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా ఫీజు లేకుండా ఉచిత ఎల్ ఆర్ ఎస్ అమలు చేయాలని,లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ ను వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందచేశారు. వెంట మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, రాయికల్ జెడ్పిటిసి అశ్విని జాదవ్, వైస్ చైర్మన్ లు గోలి శ్రీనివాస్, గంద్ర రమాదేవి, పట్టణ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ ,పార్టీ నాయకులు,కౌన్సిలర్ లు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న మాజీ జెడ్పీటీసీ



**వెల్గటూర్, మార్చి 7 (నినాదం న్యూస్)**
మండల తెరాస సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటిసి దోరిషెట్టి వెంకటయ్య మరోసారి తన ఉదారతను చాటుకున్నాడు.మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేసి తన సేవా గుణాన్ని మరోసారి చాటుకున్నారు.ఆలయ,పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.ఆంజనేయ ఆలయానికి పెద్ద మొత్తంలో విరాళం అందజేసిన దోరిశెట్టి వెంకటయ్యను ఆలయ కమిటీ సభ్యులు శాలువా,జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,నాయకులు బందెల ఉదయ్,పెద్దురి భరత్,జూపాక కుమార్,గుమ్ముల సతీష్,శాగని శ్రీనివాస్,దొరిశెట్టి మల్లేశం,నక్క సురేష్,బుసర్తి గంగారాం,తిరుపతి,సంకోజు నరేష్,కొప్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**వెల్గటూర్, మార్చి 7 (నినాదం న్యూస్)**



ఎండపల్లి మండలం లోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం రోజున జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చెందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.మానవ మునగడలో మహిళల పాత్ర కీలకమని,నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను,విద్యార్థుల తల్లులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గొల్లపల్లి శిరీష,ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరేష్ కుమార్,కృష్ణారెడ్డి మహిళా ఉపాధ్యాయులు రమాదేవి,శ్రీలత,సిబ్బంది ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించాలి

- కరీంనగర్ అంటే కెసిఆర్‌కు సెంటిమెంటు జిల్లా..
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, మార్చి 7 (నినాదం న్యూస్)**
భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల శంఖారావం కరీంనగర్ నుండి ప్రారంభిస్తున్నట్లు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఈ నెల 12 న కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభ స్థల ఏర్పాట్లను కరీంనగర్ లోకసభ అభ్యర్థి బి వినోద్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కరీంనగర్ అంటే కెసిఆర్ కు సెంటిమెంటు జిల్లా అని కరీంనగర్ నుండి ఏ కార్యక్రమం చేపట్టిన విజయవంతం అవుతుందని కెసిఆర్ కు కరీంనగర్ ప్రజలతో ఎంతో అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుటకు కెసిఆర్ కరీంనగర్ నుండి శంఖారావం పూరించారని అన్నారు..ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో సింహ గర్జనతో ప్రారంభించామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో రైతుబంధు దళిత బంధు పథకాలను ఇక్కడినుండే ప్రారంభించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై మూడు నెలల్లోనే తెలంగాణ ప్రజలకు విసుగు వచ్చిందని తెలంగాణ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. 12వ తేదీన జరిగే ఎన్నికల్లో ఇదే కరీంనగర్ నుండి మరోసారి శంఖారావం పూరించనున్నరని కెసిఆర్ అధినేతగా ఉండాలని తెలంగాణ ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ గళం వినిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు వి రామక్రిష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ కార్పొరేటర్లు ఐలందర్ యాదవ్, గందె మహేష్ వీర్ల వెంకటేశ్వర్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు పొన్నం అనీల్ గౌడ్ ఏనుగు రవీందర్ రెడ్డి,డా. అమిత్ కుమార్ జమీలుద్దీన్ తదితరులు ఉన్నారు.

## రిషి ద ప్లేస్కూల్లో ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



**కరీంనగర్, మార్చి 7 (నినాదం న్యూస్)**
భారతరత్న నోబల్ అవార్డ్ గ్రహీత సర్.సి.వి.రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవని రిషి విద్యాసంస్థల చైర్మన్ కామరపు చెన్నప్ప కొనియాడారు. గురువారం నగరంలోని మారుతీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల రిషి ద ప్లే స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసినటువంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్నీ చెన్నప్ప ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ సి.వి.రామన్ చిన్నతనం నుండే వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప విషయాలను కనుగొన్నారని చెప్పారు. ఆయన రూపొందించిన రామన్ ఎఫెక్ట్ నేటికి ఎన్నో సత్ఫలితాలిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ వారి మార్గదర్శకాలను తుచ తప్పకుండా ఆచరించి పాటించినట్లైతే అద్భుత ఫలితాలు సాధిస్తామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. మన దేశంలో వారు కనుగొనట్టువంటి రామన్ ఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునేటువంటి జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ అనే పేరుతో వైజ్ఞానిక ప్రదర్శనను చేపట్టడం జరిగినదని చెప్పారు. ఇందులో సుమారు 250 మంది చిన్నారులు వివిధ ఆకర్షనీయమైన ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు మరియు సందర్శకులకు అత్యుత్తమంగా వర్ణించి చెప్పారు. చిన్నారులు చిట్టి ఆలోచనలతో తయారు చేసిన రామాయన్, న్యూ పార్లమెంట్ హౌజ్, కెలిడియో స్కోప్, ఏరో స్పెఎస్ చంద్రయాన్ 3, వంటి చాలా నమూనాలు ఆకర్షింపచేశాయి. సైన్స్ ఫేర్ కు హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు వర్ణించిన విధానాలకు ఆకర్షితులై సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో మరిన్ని అత్యుత్తమ నమూనాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ కామారపు కౌశల్, అడ్మిన్ రజిత, మహిళా టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆరోగ్యంపై అవగాహన



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండల కేంద్రములోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతులకి ఆరోగ్యం పై అవగాహన సదస్సు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బోయినపల్లి మాధవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలకి గర్భాశయ వ్యవస్థ నిర్మాణం పని చేసే పద్ధతి,నెల సరి రోజుల లో వచ్చే సమస్యలు రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి

**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారించడానికి వ్యాక్సిన్ గురించి అవగాహన**

రొమ్ము క్యాన్సర్ నీ ముందస్తు గా గుర్తించడానికి తెలుసుకునే పద్ధతులు రక్త హీనత గురించి నివారించడానికి పౌష్టిక విలువలు ఉన్న ఆహారం గురించి అవగాహన కలిగించడం జరిగింది అనంతరం పిల్లల సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ నుంచి డాక్టర్ హారిక డాక్టర్ అనూష, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ , సువర్ణ ఉమెన్ యంపవర్మెంట్ సెల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం టీమ్ కౌశిక్ ,గీతారెడ్డి ఆర్గనైజర్ వీరస్వామి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రొఫెసర్స్ పాల్గొన్నారు

## జమ్మికుంటలో దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ ఆగడంపై బిజెపి శ్రేణుల హర్షం

- ప్రధాని రైల్వే మంత్రి, ఎంపీ బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్)**
ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సికింద్రాబాద్, దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు (12791/92) జమ్మికుంటలో ఆగడానికి రైల్వే శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం హర్షనీయమని, ఇది రైల్వే ప్రయాణికులకు వ్యాపారులకు శుభవార్త లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. దానాపూర్ ఎక్స్ ప్రెస్ జమ్మికుంటలో ఆపడానికి రైల్వే శాఖ చర్యలు తీసుకున్నందున స్థానిక బిజెపి శ్రేణులు రైల్వే స్టేషన్లో ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్, ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ
దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్రం దృష్టికి, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్ , అధికారుల దృష్టికి తీసుకెళ్లారని, తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్ నుండి దాణాపూర్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలును జమ్మికుంట స్టేషన్ లో ఆగేలా ఏర్పాట్లు చేస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమన్నారు. దాణాపూర్ ఎక్స్ ప్రెస్ తో కాశీ, నాగపూర్ వంటి పట్టణాలకు నేరుగా వెళ్లే అవకాశం కలిగిందని, తద్వారా ఎంతో సమయం, డబ్బు ఆదా అవుతాయని , ప్రయాణికులకు వ్యాపారస్తులకు ఇది ఎంతో ఉపయోగకరమని , ప్రజలందరికీ ఇది శుభవార్త లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు మాడ వెంకటరెడ్డి, జీడి మల్లేష్, పల్లపు రవి, తిరుపతి శ్రీనివాస్, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, కొలకని రాజు, ఇటికల సరూప, మోడం రాజు, ఠాగూర్ రాకేష్, గిరవని విజేందర్, గండికోట సమ్మయ్య, రాచపల్లి ప్రశాంత్, శనిగరపు రవి, లకిడే రాజు, మర్రి రవీందర్, గుర్రం సంతోష్, ఏ రామస్వామి, మేడిపల్లి మహేష్, కేశ స్వరూప, గుండ్ల తిరుపతి, యంసాని సమ్మయ్య, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, నాగపురి విజయ్,మంతిని అశోక్, బిజెపి కార్యకర్తలు వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సంజీవని' ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- మహిళలతో కిక్కిరిసిన సంజీవని హాస్పిటల్



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఆస్పత్రిలో మహిళలకు 'ఉచిత మెగా వైద్య శిబిరం' నిర్వహించారు. ఈ క్యాంప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ హేమలత హాజరై శిబిరాన్ని ఆస్పత్రిలో ప్రారంభించారు. సంజీవని ఆస్పత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.ప్రణీత, యూ.అనిత ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దాదాపు 300 మంది ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మహిళల కోసం ఉచిత శిబిరం నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా మహిళలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 'సంజీవని' ఆస్పత్రి, వైద్యులు డాక్టర్ ఎం.సురేశ్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ యు.సురేశ్ ఎమ్మెస్ జనరల్ ఫిజీషియన్, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ కిషోర్ కామిశెట్టి హాస్పిటల్ అడ్మిన్ పడాల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొని క్యాంప్ ను విజయవంతం చేశారు.

## అక్రమ లేఔట్‌లపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు మున్సిపల్ పాలకవర్గం ఫిర్యాదు




**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణంలో అనధికారికంగా, అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న లే అవుట్లను వెంటనే నిలిపివేసి తగు చర్యలు చేపట్టాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు, పోలీస్ కమిషనర్ కు హుజరాబాద్ మునిసిపల్ పాలకవర్గం గురువారం ఫిర్యాదు చేసింది. హుజురాబాద్ లో అనధికార లేవట్లపై జిల్లా కలెక్టర్ కు ఇప్పటి వరకు అనేక ఫిర్యాదులు చేశారని, దీనిపై స్పందించిన కలెక్టర్ చర్యల నిమిత్తం స్థానిక అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ..పెడచెవిన పెట్టారని మున్సిపల్ పాలకవర్గం భావించింది. దీంతో గురువారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి అక్రమ లేవుట్లపై జిల్లా కలెక్టర్ తో పాటు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అక్రమ లేఔట్లతో ప్రభుత్వ ఆదాయానికి, పురపాలక సంఘానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అక్రమ లేఔట్ చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని, అట్టి రిజిస్ట్రేషన్ లను వెంటనే నిలిపివేయాలని ఫిర్యాదులో కోరారు. అంతేకాకుండా ఒకవేళ ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తి అయితే అందులో 10 శాతం భూమిని పురపాలక సంఘానికి అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి అక్రమంగా ఏర్పడిన, ఏర్పడుతున్న లేఅవుట్ల నుండి కనీసం ఒక శాతం ఓపెన్ స్పేస్ కూడా పురపాలక సంఘానికి కేటాయించడం లేదన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను సైతం తొలగించాలన్నారు. ఈ విషయంపై తగు ఆదేశాలిచ్చి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల తో పాటు కౌన్సిలర్లు ఉన్నారు.

## కోటిలింగాల ఆలయ ప్రధాన ద్వారంపై పట్టింపేది..?

- అలంకరణకు నోచుకోని ఆర్చి
- కనీసం మామిడి తోరణాలు కట్టని వైనం



**వెల్గటూర్, మార్చి 7 (నినాదం న్యూస్)**
వెల్గటూర్ మండల కేంద్రం నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన ద్వారం(ఆర్చి) మహాశివరాత్రి సందర్భంగా గురువారం రాత్రి వరకు కూడా కనీస అలంకరణకు నోచుకోలేదు.ఎంతో ఘన చరిత్ర కలిగిన శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల కోటేశ్వర ఆలయం మహా శివరాత్రి వేడుకలకు గత అయిదు రోజులుగా అధికారులు ముమ్మర ఏర్పాట్లు,సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రధాన ద్వారం,సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దారి చూపే రహదారి, ఆర్చిని శుభ్రం చేయడం, మామిడి తోరణాలు,విద్యుత్ కాంతులతో అలంకరించడం వంటివి కనిపించక పోవడంతో భక్తులు,ప్రజలు పెదవి విరుస్తున్నారు.రానున్న రోజుల్లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సి ఉండగా పాలకుల,అధికారుల నిర్లక్ష్య వైఖరి తో ఆలయ శోబ మసకబారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆలయాన్ని,ప్రధాన ద్వారం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు

మొదటిపేజీ తరువాయి

అమిర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకూ ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరపున న్యాయవాదులు సుదీర్ఘ వాదనల వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడిరది. కొత్తగా ఎమ్మెల్సీల నియామక ప్రక్రియ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను సూచిస్తూ గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ తమిళిసై రిజెక్ట్ చేసిన విషయం తెలిసింది.

## కాంగ్రెస్, టిడిపి వల్లే పాలమూరు వెనకబాటు

మొదటిపేజీ తరువాయి

టీడీపీ, కాంగ్రెస్‌లేనన్నారు. గత పార్టీలు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలమూరు ప్రాజెక్టులను పెండిరగ్ ప్రాజెక్టులుగా మార్చారని విమర్శించారు. ఆ పెండిరగ్ ప్రాజెక్టులను కేసీఆర్ రన్నింగ్ ప్రాజెక్టులు గా మార్చారని చెప్పారు. పాలమూరును పచ్చబడేలా చేసింది కేసీఆరేనని స్పష్టం చేశారు. పాలమూరుకు మళ్లీ వలసలు తిరిగొచ్చాయన్నారు. 2014కు ముందు పాలమూరు ఎలా ఉండేది.. ఇప్పడెలా ఉందని ప్రశ్నించారు. పాలమూరును ఆనాడు చంద్రబాబు దత్తత తీసుకున్నారని, పదేండ్లు అధికారంలో ఉన్నా చంద్రబాబు పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. పాలమూరు కరువుతో కాంగ్రెస్, టీడీపీలు రాజకీయాలు చేశాయని విమర్శించారు. తాము పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు సాధించామని, కాలువలు తవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. పోతిరెడ్డిపాడు నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీళ్లు తీసుకెళ్తుంటే రేవంత్ మాట్లాడలేదని విమర్శించారు. నాడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని ఆరోపించారు. 30 ఏండ్లలో కల్వకుర్తి ఆయకట్టు కిద 13 వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, బీఆర్ఎస్ హయాంలో అదే కల్వకుర్తి కింది 3 లక్షల 7 వేల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పారు. నెట్టంపాడు కింద ఆనాడు 2700 ఎకరాలకు నీరివ్వగా, మహబూబ్ నగర్ జిల్లాలో తారు 6 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చామని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పాలమూరు నుంచి ప్రజలు వలసలు వెళ్లారని, కేసీఆర్ పాలనలో వలసలు వెళ్లిన ప్రజలు పాలమూరుకు తిరిగి వచ్చారని చెప్పారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ముందుకు తీసుకెళ్లామన్నారు. ఉమ్మడి పాలనలో ఒక్క మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, కానీ తాము పాలమూరు జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు, టీచింగ్ దవాఖానలు ఇచ్చామని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన పౌరుషాన్ని పాలనలో చూపెట్టాలని ఎద్దేవాచేశారు. ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్టే నోటికొచ్చినట్టు మాట్లాడొద్దని సూచించారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. కేసీఆర్ కిట్లు తెస్తే.. రేవంత్ రెడ్డి తిట్లలో పోటీ పడుతున్నారని విమర్శించారు. తన ఎత్తు గురించి కూడా రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తాను కూడా ఆయన ఎత్తు గురించి మాట్లాడగలనని.. కానీ తనకు విలువలు ఉన్నాయని చెప్పారు. ఎవరెంత ఎత్తు ఉన్నారో ప్రజలకు అవసరం లేదని వెల్లడిరచారు.

## లిక్కర్ కేసు పెద్దదేమీ కాదు

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. అనుభవరాహిత్యం, అవగాహన లోపంతో సీఎం రేవంత్ పాలన ఉందని, అలాంటి ముఖ్యమంత్రి ఉండడం మన ఖర్మ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో రాష్ట్రంలో కృత్రిమ కరువు వచ్చిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లను ఎత్తిపోయలేదని విమర్శించారు. సీఎం రేవంత్ డీఎన్ఏలోనే మోదీతో స్నేహం ఉందని చెప్పారు. ఆయన బీజేపీలో చేరే అవకాశం ఉందన్నారు. గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు చనిపోతుంటే ముఖ్యమంత్రి పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ భాష ఎలా ఉంది.. ఆయనపై కేసులు పెట్టాలన్నారు. మహిళల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లపై న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద దీక్ష చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని రెండు జాతీయ పార్టీలూ చూస్తున్నాయని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవకపోతే ప్రజలకే నష్టమన్నారు.

## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

మొదటిపేజీ తరువాయి

ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'ఢిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు. తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు. 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌వి దిక్కుమాలిన విధానాలు

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 11.3 కిలో మీటర్లు పొడవున 6 లేన్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలన్నారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని.. ఆయన దీక్షకు దిగితే మా కార్యకర్తలే కెటిఆర్ ను కంచె వేసి కాపాడుతారని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు నగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టబడి అని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ ను అధ్యక్షా అని పిలవాల్సిందేనన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ



ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన. .దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని తెలిపారు రేవంత్. దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చేరిపేస్తామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేశామన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రేవంత్ రెడ్డి చెప్పారు.

### పాతబస్తీ మెట్రోకు నేడు శంకుస్థాపన

పాతబస్తీ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మెట్రోరైలు పనులకు మోక్షం కలగనుంది. ఆ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు ఫారూఖ్‌నగర్ వద్ద బల్దియా, విద్యుత్, మెట్రోరైలు అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సీఎం వచ్చే దారిలో జీహెచ్ఎంసీ అధికారులు డివైడర్‌కు రంగులు, రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, ఫలక్‌నుమా ఏసీపీ బి.యాదగిరి స్వామి, ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రేటర్‌లో తొలిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈనేపథ్యంలో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. మ.12.30 గంటలకు సికింద్రాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనులకు, 1.30 గంటలకు బంజారాహిల్స్‌లో డా.బాబు జగ్జీవన్‌రాం భవన్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జూపార్కు సమీపంలోని మీరాలం ఎస్టీపీని, 4.30 గంటలకు ఇబ్రహీం గోల్కొండ మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తారు. మార్చి 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్‌బీనగర్‌లో బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌ను, 4.30కు ఉప్పల్‌లో నల్లచెరువు ఎస్టీపీని, 5 గంటలకు సికింద్రాబాద్ ఎన్‌హెచ్44లో ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రారంభిస్తారు. మార్చి 12న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలతో రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొంటారు. డా.సైరస్ పూనావాలా సెంటర్ ఫర్ ఇన్‌ఫెక్షస డిసీజెస్ ఆఫ్ ఇండియా కేంద్రం పనులకు శంకుస్థాపన చేస్తారు.

## 15నుంచి ఒంటిపూట బడులు

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడిరచింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. అలాగే.. తెలంగాణలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో.. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. తెలంగాణలో పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్`1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్`2 పరీక్ష నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

## ఉక్రియిన్‌పై క్షిపణిదాడి

అయితే అతని కాన్వాయ్ అతి సమీపంలోనే రష్యా క్షిపణిచే దాడి జరుగగా ఇద్దరు దేశాల నేతలు తృటిలో తప్పించుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గ్రీక్ ఎంబసీకి చేరుకున్నప్పుడు 100 మీటర్ల దూరంలో రష్యన్ క్షిపణి దాడి జరిగిందని తెలుస్తోంది. ఆ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వల్పంగా తప్పించుకున్నట్లు చెబుతున్నారు. రష్యా`ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత జలెన్స్కీకి అతి సమీపంలో క్షిపణి దాడి జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘటన చాలా నష్టాన్ని కలిగించిందని తనకు తెలుసని జెలెన్స్కీఈ ఘటన తర్వాత అన్నారు. తన దగ్గర ఇంకా అన్ని వివరాలు లేవని, కానీ చాలా మంది మరణించారని వెల్లడిరచారు. మనం ముందుగా మనల్ని మనం రక్షించుకోవాలని అన్నారు. దానికి ఉత్తమ మార్గం బలమైన వాయు రక్షణ వ్యవస్థను కల్గి ఉండటమేనని చెప్పారు. అంతేకాదు రష్యా ఇంతకుముందు కూడా చాలాసార్లు ఒడెస్సాను లక్ష్యంగా చేసుకుంది.

## చెరువు శిఖంలో మల్లారెడ్డి అల్లుడి కాలేజీ

**హైదరాబాద్:** మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలకు చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. హైదరాబాద్ శివారు దుండిగల్‌లోని చిన్న దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్, ఎంఎల్‌ఆర్‌ఐటీఎం కళాశాలలకు సంబంధించిన రెండు శాశ్వత భవనాలు, 6 తాత్కాలిక షెడ్ల కూల్చివేతలు ప్రారంభించారు. మొత్తం 8.24 ఎకరాల చెరువు (ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్) ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గతంలో గుర్తించారు. ఈ మేరకు వారం క్రితం యాజమాన్యానికి నోటీసులిచ్చారు. తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. దీన్ని అడ్డుకునేందుకు కొంత మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వారికి అధికారులు సర్దిచెబుతున్నారు.

## ధరణి సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత

**హైదరాబాద్:** 'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. 2,46,536 దరఖాస్తులు పెండిరగ్‌లో ఉండగా.. వాటి పరిష్కారం కోసం ఈ నెల 1 నుంచి తహసీల్దార్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులు పరిష్కరించినట్లు వెల్లడిరచారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. రోజుకు 15 వేలకు పైగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండిరగ్ మ్యూటేషన్ సంబంధించి 15,070 దరఖాస్తుల్లో 5,471 వరకు పరిష్కరించామని వివరించారు. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తుల్లో 9,883 వరకు పరిష్కరించామన్నారు. ఇప్పటి వరకు స్పెషల్ డ్రైవ్ ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరించడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆకాంక్షించారు.

# నిన్ను ఖతం చేస్తారు జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి

నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడు కేసీఆర్ గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఇకపోతే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. గతంలో ఎన్నో ఏండ్లు వరుస కరువు చూశాం. కేసీఆర్ ముందు చూపుతోనే ఆ కరువు మీద సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్టు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రిపేర్లు చేసి ఉంటే చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్, మానకొండూరులో ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఊరురా చెప్పాలి. ఇదే టైంలో కేసీఆర్ ఉండి ఉంటే ఎ, `లటైనా నీళ్లు తెచ్చి పంటలు కాపాడుతుండే. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఎల్ఎండీని ఖాళీ చేస్తున్నారు. భవిష్యత్‌లో కరీంనగర్‌లో కూడా గొంతు ఎండుతది.. డైలీ వాటర్ సప్లయి బంద్ అయితది. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి ఇంత చిల్లర రాజకీయం సరికాదు అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో టీడీపీని ముంచిండు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను కూడా ముంచేటట్టు ఉన్నారని ముస్లిం సోదరులు భావిస్తున్నారు. మోదీని రేవంత్ పొగడ్తలతో ముంచెత్తారు. ఆత్మగౌరవం కలిగిన ఏ తెలంగాణ బిడ్డ మాట్లాడని, ఒప్పుకొని మాటలు రేవంత్ మాట్లాడారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను చూసి హర్ ఘర్ జల్, మిషన్ కాకతీయను చూసి అమృత్ సరోవర్ అని పెట్టుకున్నారు. అలా అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారింది. అలాంటి తెలంగాణ మోడల్‌ను కించపరుస్తూ.. గుజరాత్ మోడల్‌ను చేస్తాం ఈ రాష్ట్రాన్ని అని రేవంత్ మాట్లాడుతున్నారు. అదానీని పొట్టుపొట్టు తిడుతాడు రాహుల్. నువ్వేమో అదానీతో ఆలయబలయ్ చేసుకుంటావ్. దిక్కుమాలిన పనులు చేసిన రేవంత్ ప్రభుత్వం.. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయి ప్రజల్లో పలచన అయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

### వర్షపాతంపై సిఎం రేవంత్ తప్పుడు సమాచారం

తెలంగాణలో వర్షపాతం నమోదుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షపాతంపై ముఖ్యమంత్రివి అబద్దాలని చెప్పారు. భారత వాతావరణ శాఖ



లెక్కల ప్రకారం 2023`24 సంవత్సరానికి సాధారణం కంటే 14 శాతం ఎక్కువ వర్షపాతం రాష్ట్రంలో నమోదైందని తెలిపారు. నీటి సమస్యలు తీర్చే సామర్థ్యం లేక.. లోటు వర్షపాతమంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సత్యదూరమైన మాట్లాడటం పట్ల తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంపై రేవంత్ వ్యాఖ్యలు ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని విమర్శించారు.లెక్కల ప్రకారం 2023`24 సంవత్సరానికి సాధారణానికంటే 14శాతం ఎక్కువ వర్షపాతం తెలంగాణలో నమోదు అయ్యింది. నీటి సమస్యలని తీర్చే చేవలేక, చేతకాక .. లోటు వర్షపాతం అని మాట్లాడడం విడ్డూరం అన్నారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు సత్యదూరపు మాటలు మాట్లాడుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత వారి ప్రవర్తన చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకొంటున్నారు. సమస్యలు తీర్చడం మాట అటుంచి, తెలంగాణ రైతాంగానికి మూడు నెలల్లోనే స్కాంగ్రెస్ చేతగానితనం పూర్తిగా అర్థమయ్యిందని పేర్కొన్నారు.

# ఉత్సాహంగా శాంతినికేతన్‌లో 26 వార్షికోత్సవం








- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు

**సంగారెడ్డి పద్ధతి, మార్చి 7 ( నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట పట్టణంలోని శాంతి నీకేతన్ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం 26వ వార్షికోత్సవంలొ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కరస్పాండెంట్ మాలిపటల్ ప్రభు, ప్రిన్సిపాల్ అరవింద శ్రీఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా చిన్నారుల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి ముఖ్యఅతిథిలు సదాశివపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమతి అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ మాజీ కౌన్సిలర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సదాశివపేట పట్టణంలో సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థుల కు నేర్పుతున్నటువంటి విద్యాసంస్థ శాంతినికేతన్ విద్యాలయం అని శాంతినికేతన్ విద్యాలయం యాజమాన్యాన్ని ప్రశంసించారు. విద్యార్థుల్లో జాతీయ భావాలు దేశభక్తిని ఉత్తమ విద్యను అందించడంలో శాంతినికేతన్ విద్యాలయం సదాశివపేట పట్టణంలో మొదటి స్థానంలో ఉందని వక్తలు మాట్లాడటం జరిగింది.సంగారెడ్డి జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసం స్థలను కంగు తినిపిస్తూ సదాశివపేట పట్టణంలొ గత 25 సంవత్సరాలుగా అత్యుత్తమ విద్యను అం దించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దిన ఘనత శాంతినికేతన్ విద్యాలయందే అన్నారు. ఎలాంటి ఫలితాలు విడుదలైన ఆ ఫలితాల్లో శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థి తప్పనిసరిగా ఉంటాడని చెప్పడంలో కూడా అతిశయోక్తి లేదన్నారు. సుమారు రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్పొరేట్ ల 25 వేల నుండి 40,000 పాఠశాలలో ఉన్నాయి. అందులో శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థిని మాచునూరి నాగలక్ష్మి కి ఈ విద్యా సంవత్సరం జేఎన్టీయూ టాపర్ గా బంగారు పతకం లభించిందన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త జాతి గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి అయిన ఇస్రో చైర్మన్ శ్రీ సోమనాథ్ చేతుల మీదుగా బంగారు పతకాని అందుకున్న మాచునూరి నాగ లక్ష్మి తండ్రి శివకుమార్ విద్యార్థి శాంతినికేతన్ లో 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి నందుకు గర్విస్తున్నామన్నారు . ఇంతటి ఉన్నతమైన ఉత్తమమైన విద్యను అందిస్తున్న శాంతినికేతన్ లో మీ చిన్నారులను చదివిస్తున్న మీ అందరిని కూడా అభినందిస్తున్నామన్నారు. ప్రత్యేక బహుమతులు అతిథుల చేత అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచులు రేన్లపల్లి రాములు, వెంకటాపూర్ నరేష్ పాల్గొన్నారు.

### మహిళలు

# అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలి




- అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్

**నినాదం ( మంచిర్యాల బ్యూరో )** ఆర్థిక, రాజకీయ, సామాజిక పరంగా అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,(ఎం డీ ) పిల్లి రవి పేర్కొన్నారు..గురువారం జిల్లా కేంద్రంలోని అంజనీ పుత్ర కార్యాలయం లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించారు.ఛైర్మన్ శ్రీధర్, ఎండీ రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం, అన్నింటా సగంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారత సాధించినట్లు అవుతుందని అన్నారు. మహిళల స్థితిగతులు బాగుపడందే సమాజం అభివృద్ధి చెందని అన్నారు. మహిళల పట్ల పురుషులు ఆలోచన ధోరణి మారాలని అన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారని అన్నారు.

# "ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ దినోత్సవ వేడుకలు"




**సిర్పూర్, మార్చి 07(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళా దినోత్సవ వేడుక లను నిర్వహించారు. ఈ వేడుకలు కళాశాలలోని మహిళా సాధికారత విభాగం మరియు భారతీయ యువశక్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. లక్ష్మీ నరసింహం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భారతీయ యువశక్తి ట్రస్ట్ ప్రతినిధి కునాల్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరపున మహిళలు స్వశక్తితో ఎదిగేలా విద్యార్థిను లకు వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజు, అధ్యాపకులు, మహిళా సాధికారత విభాగం ఇన్ చార్జ్ ఆర్. కృష్ణవేణి, అధ్యాపకులు ఇ.శారద,రోజ్ మేరీ, శాంభవి, కవిత, ఎం.రాజేశ్వర్, డా.వి.దేవేందర్, వెంకటేశం, భారతీయ యువశక్తి ట్రస్ట్ ప్రతినిధి శంకర్ పాల్గొన్నారు.






# నియోజకవర్గంలో అభివృద్ధే తమ లక్ష్యం

- చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్

**మంచిర్యాల, నినాదం న్యూస్ :** చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు.చెన్నూర్ పట్టణంలోని గోదావరి రోడ్డులోని ఎల్లమ్మ తల్లి గుడికి15లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్షిక బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు.చెన్నూర్ మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై పాలకవర్గంతో సుధీర్ఘంగా చర్చించారు.పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సమక్షంలో పాలకవర్గం ఆమోదం తెలిపింది.అదేవిధంగా రామక్రిష్ణపూర్ ఠాగూర్ స్టేడియంలో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి కాకా స్మారక పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన పర్యవేక్షించారు.అనంతరం వెంకటస్వామి క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు, ప్రైజ్ మనీ అందజేశారు.సెప్టెంబర్ తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాకా స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని,గ్రామీణ ప్రాంత క్రికెట్ క్రీడాకారులను నేషనల్ లెవెల్ లో క్రికెట్ అందించే దిశగా కాకా ఫౌండేషన్ పనిచేస్తుందని వివేక్ అన్నారు.







# నటులకు ఆత్మగౌరవం ముఖ్యం

## కంగనా పోస్ట్‌తో మరోమారు మంటలు




నిత్యం ఏదో ఓ వివాదంలో ఉండే కంగనా రనౌత్ మరోసారి వార్తల్లోకెక్కారు. ఈసారి ఇన్‌డైరెక్ట్‌గా తన ఇండస్ట్రీపైన, సెలబ్రిటీలపైనే సెటైర్లు వేసి బాలీవుడ్‌లో మంట లేపింది. ఇప్పుడు ఈ విషయం హిందీ పరిశ్రమతో పాటు సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఏ విషయం మనసులో దాచుకోకుండా మోహం మీద కొట్టినట్లు చెప్పే ఈ ముద్దుగుమ్మ తాజాగా నటులకు ఆత్మగౌరవం ముఖ్యమంటూ ఓ పోస్టు పెట్టి అగ్గి రాజేసింది. విషయానికొస్తే.. ఈ మధ్య గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అంబానీ ఇంట్లో అనంత్, రాధికల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మూడు రోజుల పాటు జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకలకుదే , విదేశాల నుంచి చాలా మంది పెద్ద ప్రముఖులు హాజరైన సంగతి తెలిసిందే. అదేవిధంగా బాలీవుడ్ నుంచి కూడా దాదాపు టాప్ స్టార్స్ హీరో హీరోయిన్స్ అందరు పాల్గొనడమే కాక ఆడి పాడారు. ఆ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో బాగానే వైరల్ అయ్యాయి. అయితే ఈ కార్యక్రమంలో బాలీవుడ్ క్వీన్‌గా పేరు సంపాదించుకున్న కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ పార్టిసిపేట్ చేయలేదు కానీ పరోక్షంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కామెంట్లు చేసింది. దీంతో ఈ అంశం నార్త్‌లో బాగా చర్చనీయాంశం అవుతోంది. అసలు ఆమె సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టు సారాంశం ఏంటంటే.. ప్రతి ఒక్కరికి డబ్బుకంటే ఆత్మగౌరవం ముఖ్యమని నేను నా సెల్ఫ్ రెస్పెక్ట్‌ను చంపుకోలేనంటూ గతంలో లతా మంగేష్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలను కంగనా రనౌత్ గుర్తు చేసింది. గతంలో లతా మంగేష్కర్ గారు చెప్పిన మాటలను నేను ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తానని, అవతలి వారు ఎంత ధనవంతులైనా వారెంత డబ్బిచ్చినా పెళ్లిళ్లలో పాడనని చెప్పి తను మరణించేంత వరకు ఆ మాట మీదనే ఉందన్నారు. నేను పుట్టి ఈ స్థాయికి వచ్చేంత వరకు కూడా ఆర్థికంగా చాలా ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ, అవతలి వాళ్లు కోట్లలో డబ్బు ఇస్తామని చాలా సార్లు ఆఫరిచ్చినా వేరే వాళ్ల వేడుకల్లో డ్యాన్సులు చేయలేదని, చివరకు ఐటమ్ సాంగ్స్ కూడా చేయలేదని కంగనా రనౌత్ స్పష్టం చేశారు.


## 15 క్వింటాళ్ళ రేషన్ బియ్యం స్వాధీనం

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 6 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా లక్షేటిపేట పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన15క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చుట్టప్రక్కల ప్రాంతాలలో గుర్రాల కిషన్ అనే వ్యక్తి తక్కువ ధరలకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి సత్యసాయి నగర్ లోని ఒక షెడ్ లో నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమా చారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీ సులు దాడి చేసి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.






# విమానంలో ప్రభాస్ ఫొటో తీసిన దిశాపటాని



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే కల్కి టీం ప్రస్తుతం ఇటలీలో ఉన్నారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. తాజాగా చిత్రయూనిట్ మరో ఆసక్తికర ఫోటోని పోస్ట్ చేసింది. ఈ షూటింగ్‌లో భాగంగా..ఫ్లైట్‌లో వెళుతున్న ప్రభాస్‌ను దిశాపటానీ ఫొటో తీసింది. ఇక దిశా ఈ ఫొటో తీస్తున్న సమయంలో తీసిన ఫోటోని కల్కి టీం సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ స్టిల్ నెట్టింట ఫుల్ వైరల్‌గా మారింది.

# నేడు ప్రేములు చిత్రం విడుదల



మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం 'ప్రేమలు' ఫిబ్రవరి 9న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ సినిమాను తెలుగులో 8న విడుదల చేస్తున్నారు.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ తెలంగాణ బొమ్మలు సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఇక ఈ సాంగ్ చూస్తే.. మొత్తం హైదరాబాద్‌ని ఒక సాంగ్‌లో కవర్ చేశారని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఈ పాటలో వచ్చిన చార్మినార్, గోల్కొండ కోట, ట్యాంక్‌బండ్, తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సీన్స్ అయితే సాంగ్‌కు హైలెట్‌గా నిలిచాయి. ఇక ఈ సాంగ్ చూసిన ఓ నెటిజన్లు మా అందమైన హైదరాబాద్‌ను ఎంతో ఆందంగా చూపించినందుకు ధన్యవాదాలు. ప్రేమతో మీ తెలంగాణ పోరగాళ్లు అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ పాటకు సుహైల్ కోయా లిరిక్స్ అందించగా.. కె జి మార్కోస్, విష్ణు విజయ్ పాడారు. విష్ణు విజయ్ సంగీతం అందించాడు.

